Entered
ప్రజాశక్తి ఆదివారం అనుబంధం
జులై 23, 2006
SONY
సృష్టికి ప్రతి సృష్టి
టెస్ట్ ట్యూబ్ బేబి

హ్యాపీ బర్త్‌డే

(23.7.2006 నుంచి
29.7.2006వరకు)

కె. సందీప్
2సం॥, జులై-23
మాధవి-బసవయ్య
పిల్లాయిపల్లి-నల్లగొండ

పి.మనోభిరామ్
5సం॥, జులై-23
శ్రీఉమ-పి.వి.రమణ
అశోక్‌నగర్-హైదరాబాద్

భాస్కర్
4సం॥, జులై-23
వెంకటలక్ష్మి-రామ్‌కుమార్
పూడిమడక-విశాఖపట్నం

ఎన్. అరుణ్‌సుందర్(బన్ను)
10సం॥, జులై-24
అనిత-ఆంజనేయులు
హనుమాన్‌జంక్షన్-కృష్ణా

హేమంత్‌సాయి
3సం॥, జులై-28
సుమలత-నాగభూషణరావు
విజయవాడ-కృష్ణా

కె. స్పందన
6సం॥, జులై-25
అనురాధ-వెంకటేష్
సుందరయ్యకాలనీ-నెల్లూరు

యం. శ్రావ్య
6సం॥, జులై-2000
రంగనాయకమ్మ-రవీందర్
తాళ్ళపల్లిగూడ-రంగారెడ్డి

సాత్విక
4సం॥, జులై-2002
అశ్విని-హరినాథ్
తార్నాక-హైదరాబాద్

ఎన్. చంద్రమౌళి వర్మ
4సం॥, జులై-2002
భారతి-చెంగయ్య
నెల్లూరు

డి. జోసఫ్
7సం॥, జులై-1999
సునీతారత్నం-యేసురత్నం
కాలేరు-రాజమండ్రి

బి. జోచితరెడ్డి
4సం॥, జులై-25
శైలజ-శ్రీనివాస్‌రెడ్డి
ఎదులాపురం-ఖమ్మం

విలువల పట్ల అవగాహన

మన దేశంలోని హిందూ, ముస్లిం, ఇతర మతాల్లో నైతిక విలువల గురించి ప్రస్తావన ఉంది. రామాయణం, మహాభారతం, ఖురాన్‌లలో దీని గురించి స్పష్టంగా పేర్కొన్నారు. గతంలో తల్లిదండ్రులను, గురువులను గౌరవించేవారు. వారికి విలువనిచ్చేవారు. ప్రస్తుతం విలువలు క్రమంగా తగ్గుతున్నాయి. మనకంటూ ఓ సంస్కృతి ఉంది. దాన్ని మనం పాటించాలి. అంతేకాని పశ్చిమ దేశాల సంస్కృతిని ఎందుకు అలవాటు చేసుకోవాలి. ఆ దేశాల్లో విద్యారంగంలో వచ్చిన మార్పులను, టెక్నాలజీని అనుసరించడం ప్రధానం. ఏ దేశంలోనూ లేనంత యువత మన దేశంలో ఉన్నారు. వీరిని సరైన మార్గంలో నడిపించాలి. అప్పుడే దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుంది. ఇది విజయవంతం కావాలంటే పాఠశాల, కళాశాల, యూనిర్శిటీ స్థాయిల్లో విద్యార్థులకు విలువల పట్ల అవగాహన కల్పించాలి. సరైన మార్గాన్ని యువతకు చూపించకపోతే వీరిలోని సామర్థ్యం నిర్వీర్యమవుతుంది. నాటి తరానికీ, నేటి తరానికీ చాలా తేడా ఉంది. ఈ తరం వారికి విలువలంటే లెక్కలేదు. అంకితభావం, కష్టపడి పనిచేయడం, నిజాయితీ లేవు. ప్రపంచంలోని విద్యా వ్యవస్థల్లో మనది గొప్పది. ఇక్కడ చదువుకున్న వాళ్లు విదేశాలకు వెళ్తున్నారు. ఇది సరైంది కాదు. పాఠశాల స్థాయి నుంచే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలి. తరువాత కళాశాల, యూనివర్శిటీ స్థాయిల్లో కూడా. విద్య వ్యాపారంగా మారకూడదు. దీన్ని ఆపాలి. నిజాయితీ, కష్టపడి పనిచేయడం వల్ల ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి.

మహ్మద్ సులేమాన్ సిద్ధిఖీ

మన అతిథి గురించి...

పేరు	:	ప్రొఫెసర్ మహ్మద్ సులేమాన్ సిద్ధిఖీ
పుట్టింది	:	7.11.1944
స్వస్థలం	:	వరంగల్
విద్య	:	బిఎస్సీ, ఎంఎ, పిహెచ్‌డి
వృత్తి	:	వైస్ ఛాన్సలర్, ఉస్మానియా యూనివర్శిటీ
నచ్చని అంశం	:	సమయాన్ని వృధా చేయడం.
బలం	:	కష్టపడి పనిచేయడం, నిజాయితీ, అంకితాభావం.
అలవాట్లు	:	పుస్తక పఠనం, క్రికెట్ ఆడడం,
ఆదర్శం	:	ఉపాధ్యాయులు, మాజీ శాఖాదిపతి, ప్రొఫెసర్ హన్స్‌క్రూజ్
ఆశయం	:	యూనివర్శిటీ నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచడం

ఈ సంచికలో...

టపా ... 2
టర్నింగ్ పాయింట్ ... 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
క్యాంపస్ ఛాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
మనమూ మన నమ్మకాలు ... 20

ఇలా వుందామా... 7
ఆలోచనా ధోరణి

కథ 18
గెలుపు...

ఇంకా...

సీరియల్ 8
తెలుగుగడ్డ

ఆరోగ్యం ... 17
సమీక్షణం ... 21
మనసా... తెలుసా 22
విజ్ఞాన వీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24



దోమ కుట్టిందా?!

జులై 9 నాటి స్నేహ సంచికలో ప్రచురించిన అట్ట మీది కథ "దోమ కుట్టిందా?!" సందర్భానుసారంగా ఉంది. మేమూ చికన్ గున్యా బాధితులమే. దీన్ని ఆసాంతం చదివి పూర్వాపరాలు తెలుసుకున్నాం. సాంకేతిక పరిజ్ఞానం రెప్పపాటులో అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లోనూ ఇలాంటి వ్యాధులకు మందు కనిపెట్టకపోవడం విచారకరం. ప్రకృతిలో జీవులకన్నా ప్రకృతే బలమైంది. నిజమే కదా.

రాజ్, మంచిర్యాల, ఆదిలాబాద్



మై నెస్ట్

కథ 'మై నెస్ట్' బిల్డర్ల చేతిలో మోసపోతున్న ప్రజానీకానికి నిదర్శనం. కృష్ణమూర్తి ఓ సామాన్యుడు. పక్షిగూటిని చూసిన తర్వాతే అతనికి సొంతగూడు కట్టుకోవాలన్న ఆలోచన కలుగుతుంది. ఆ పక్షిగూటిలాగే చివరికి అతని గూడూ కూలిపోతుంది. ఓ సామాన్యుడి జీవితంలో ఇది చాలా బాధాకరమైన సంఘటన. ఆరోగ్యం శీర్షికలో 'కులమతాలకు అతీతంగా చూడాలి' బాగుంది. కార్టూన్లు నవ్వు తెప్పించాయి.

డి.విజయ, రాజేంద్రనగర్, హైదరాబాద్

ఆరోగ్యం

స్నేహలోని శీర్షికలన్నీ బాగుంటున్నాయి. ఆరోగ్యం శీర్షికలో తెలియజేస్తున్న విషయాలు హృదయం ద్రవించేలా ఉంటున్నాయి. చిన్న వయసులోనే బ్రెయిన్‌డెత్‌కు గురయినప్పటికీ పెద్ద మనసుతో వారి అవయవాలను ప్రాణాపాయంలో ఉన్నవారికి డొనేట్ చేయడం అనేది మామూలు విషయం కాదు. నిజంగా వారి జన్మ సార్థకమైనట్లే. ఈ శీర్షిక ద్వారా ఇలాంటివారిని పరిచయం చేస్తున్నందుకు స్నేహకు కృతజ్ఞతలు.

రూప, కావలి, నెల్లూరు

ఆలోచించండి...

'హ్యాపీ బర్త్‌డే', 'కలంస్నేహం' శీర్షికల స్థానంలో మరేవైనా మంచి శీర్షికలను ప్రవేశపెడితే బాగుంటుంది. వాటిపట్ల అందులో ఫోటో వచ్చిన చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు తప్ప ఇతరులకు రవంత ఆసక్తి వుండదు. ఈ విషయమై ఒకసారి ఆలోచించండి.

రాంబాబు, చేవెళ్ల

సెంటర్ స్ప్రెడ్

అట్టమీది కథ 'దోమ కుట్టిందా?!' సమయానుసారంగా ఉంది. 'అవీ ఇవీ' పేజీలో ఓటు పదిలం కవిత బాగుంది. సెంటర్‌స్ప్రెడ్ కలర్‌ఫుల్‌గా ఇస్తే ఇంకా బాగుంటుందేమో ఆలోచించండి. జోక్సు నవ్వు తెప్పించాయి. కలం స్నేహం ద్వారా చిన్నారి స్నేహితులను పరిచయం చేయడం ఆనందదాయకం.

పి. నిర్మల,
ముషీరాబాద్

మరిన్ని...

ప్రతివారమూ స్నేహలో ప్రచురిస్తున్న కార్టూన్లు, జోక్సు మమ్మల్ని నవ్విస్తున్నాయి. నేను పుస్తకం తెరువగానే మొదట చదివేది జోక్సే. వీలయితే ప్రత్యేకంగా ఒక పేజీ జోక్స్‌కు కేటాయించగలరు. ఇంకా ఎక్కువ కార్టూన్లు ప్రచురించాలని కోరుతున్నాను.

రాఘవ్, అమీర్‌పేట, హైదరాబాద్

రుచి

రుచి శీర్షిక రుచికరంగా ఉంది. వంటలన్నీ బాగుంటున్నాయి. మీరు ఎవరూ? ద్వారా కులాల పట్టింపులు సమాజానికి సిగ్గుచేటన్న విషయం స్పష్టంగా తెలియజెప్పారు. ఇలాంటి శీర్షికలు ఇంకా పెంచాలని కోరుతున్నాం. 'మనసాతెలుసా' ద్వారా టీనేజీ పిల్లల సమస్యలకు ఉచితంగా పరిష్కారమార్గాన్ని సూచిస్తున్నారు. కృతజ్ఞతలు.

రాకేష్, బాలాజీ కాలని, తిరుపతి

మనసా...

'మనసా తెలుసా' శీర్షికలో మానసిక పరమైన వత్తిళ్లకు ఉచితంగా సలహాలిస్తున్నారు. చాలా బాగుంది. దీని వల్ల టీనేజీపిల్లలు చాలా వరకూ తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశముంది. న్యాయసలహాలు చాలా మందికి ఉపయోగకరంగా ఉంటున్నాయి.

రమణ, తూర్పుగోదావరి.

బాధాకరం

'సెన్సూ కామన్ సెన్సు' శీర్షికలో 'మీరు ఎవరూ?' మానుషుల మనస్థత్వాలకు అద్దం పట్టింది. ఈ రోజుల్లోనూ చాలామందికి కుల పట్టిం పులుండడం బాధాకరమైన విషయం. కులాన్ని బట్టే స్నేహం చేసే ఛాందసవాదులు మరి కొందరుంటారు ఇలాంటి వారు నిజంగా సమాజానికి సిగ్గుచేటు. కులాలను కాదు మనుషులను ప్రేమిద్దాం అని మీరిచ్చిన పిలుపు ఎంతో మేలుకొలుపుగా ఉంది.

డి. పంకజ, రాజమండ్రి

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ.150/-కే

ఇవన్నీ!

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని. నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

-కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

3729

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

టర్నింగ్ పాయింట్

రుక్మిణి

"చర్యకు సమానమైన వ్యతిరేఖ ప్రతిచర్య ఉండును" ఇది న్యూటన్ మూడవ గమన సూత్రం. అంటే క్రియ-ప్రతిక్రియ రెండూ ఎదురెదురుగానూ, వ్యతిరేకంగానూ, సమానంగానూ పనిచేస్తాయని అర్థం. కవికోకిల గుర్రంజాషువా విషయంలోనూ అదే నిజమైంది. చాలామందికి బంతిని నొక్కడమే తెలుసు. బంతిని ఎంతగట్టిగా నొక్కితే అది అంత వేగంతో వ్యతిరేకదిశలో వెనక్కు వస్తుందన్న విషయం గమనించరు. ఇదే జాషువా విషయంలో టర్నింగ్ పాయింట్ అయ్యింది.

జాషువా తండ్రి వీరయ్య యాదవుడు. క్రైస్తవమతాన్ని స్వీకరించి, దళిత వర్గానికి చెందిన లింగమ్మను పెళ్లి చేసుకున్నాడు. అంతే... సమాజంలో వాళ్లు అర్జెంటుగా అస్పృశ్యులైపోయారు. ఫలితం... బాల్యంలోనే అంటరానితనాన్ని అనుభవించాడు జాషువా. తోటి పిల్లలు ఆటపాటలనుండి అతణ్ని వెలివేసేవారు. దగ్గరకు రానిచ్చేవారుకాదు (బంతిసూత్రం తెలీని పసికూనలు కదా)

జాషువాకు ఉపాధ్యాయులూ, పండితులూ పాఠాలు చెప్పారా? అంటే అదీలేదు... (న్యూటన్ సూత్రం తెలవకపోవడం వారి కర్మ!). జాషువాలో పట్టుదల పెరిగింది. పురాణాలు, ఇతిహాసాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. ఉభయభాషా ప్రవీణుడయ్యాడు.

జాషువాకోసోదరుడుండేవాడు. పేరు ఇజ్రాయిల్. అతనితో కలిసి నేత్రావధానాన్ని అభ్యసించాడు. ఆయన కవిత్వం విన్నవారు కరతాళధ్వనులు చేసేవారు. ఆ ధ్వనులతో సభ మారుమోగిపోయేది. తర్వాత 'కులం' తెలుసుకుని మొహాలు మాడ్చుకునేవారు. జాషువా పక్కన కూర్చున్న వారు లేచిపోయిన సందర్భాలూ ఉన్నై.

దాంతో జాషువాలో కలకలం రేగింది. ఈ లోకంలో నానారకాల జంతువులు దైవత్వాలుగా పూజింపబడమేమిటీ...? దళితులను చూడగానే ఒక మీటరుదూరం జరిగిపోవడమేమిటీ...? పక్షులూ, కోతులూ, పాములూ, ఎలుకలూ, కుక్కలూ, నక్కలూ ఇవన్నీ దేవతల వాహనాలు. ఈవైరుధ్యం చూసి చాలా వ్యధకు లోనయ్యాడు.

'గబ్బిలం' జాషువా

''పాములకు పాలు... చీమలకు పంచదార వేచుకొనుచున్న కర్మభూమిం జనించు...'' అని 'గబ్బిలం' కావ్యంలో ఆవేదన చెందాడు. దళితులు మైలపడిన వారంటారు. మరి ఆమైలను తొలగించే 'శక్తి' ఈ దేశంలోనే లేదా? గంగ, యమున, కృష్ణలాంటి నదీమతల్లుల జలాలలో వారు బుడుంగుమని ఒక మునుగు మునిగితే... ఈ అంటరానితనమనే పాపగుణం అందులో కరిగిపోదా?

జాషువా తన వాదనసంతా గబ్బిలం, ఫిరదౌసి, ముంతాజ్‌మహల్, స్వప్నకథ, బాపూజీ, నేతాజీ, కొత్తలోకం అనే కావ్యాలలో సాహితీ ప్రతిభరూపంలో చూపించాడు.

కృష్ణదేవరాయులవారి ఆస్థానంలో వున్నట్లు మనరాష్ట్రంలోనూ ఆస్థానకవి సాంప్రదాయం ఉండేది. ఈ మధ్యనే ఆపదవి రద్దయింది. అప్పటి ఆస్థానకవిగా చిళ్లపిళ్ల వెంకటశాస్త్రి ఉండేవారు. జాషువాకు స్వయంగా గండపెండేరం తొడిగి సత్కరించారాయన. అయినా సాహిత్యానికి మైల అంటదు కదా!

జాషువా తార్కికుడు. ఈ అంటరానితనంలోని 'వైరుధ్యాల్ని' తీవ్రంగా ఈసడించుకున్నాడు. హిందూమతరోగం జీవాన్ని వెనక్కి నడిపిస్తుంటే అంటరాని వారంతా క్రైస్తవమతంలోకి జొరబడ్డారు. అక్కడా ఈ విభజనే!(ఆశ్చర్యం). ఒక మాలవాడిలో... మాలరోమన్ కాథలిక్కూ, మాల బాపిస్టూ, మాల లూథరిన్నూ, సెవంతడే ఎడ్వంటిస్టూ... ఇట్లా గ్రూపులు! అందుకే...

"మాలక్రీస్తుకన్నా మాదిగ క్రీస్తుడే
యరవీసె గొప్పవాడనెను నొకడు"

.... అని ఆవేదన ప్రకటించాడు.

జాషువా జీవితంలో చమత్కారాలకూ స్థానముంది. ఒకసారి దువ్వూరి(పానశాల), జాషువా కూర్చుని ముచ్చటించుకుంటున్నారు. చిత్రమేమిటంటే ఇద్దరికీ 'కవి కోకిల' బిరుదులున్నాయి. అప్పుడే మనువాది 'విశ్వనాథ సత్యనారాయణ' రంగప్రవేశం చేసారు. హిందూమతాన్నీ, మనుధర్మాన్నీ తన భుజస్కంధాలపై వేసుకున్నారాయన. సాహితీప్రస్థానంతో మిక్కిలి ప్రచారం కల్పిస్తున్న మహానుభావుడు గదా!

"ఏమిటో కోకిలలు రెండూ ఒక దగ్గర చేరాయి" అని వ్యంగ్యోక్తి విసిరారు.

వెంటనే జాషువా అందుకుని "కోకిలలతో కిరాతకులకేం పనీ!" అని చమత్కరించారు.

మరో సందర్భంలో ఈ మహానుభావుడే జాషువా ఉత్తరీయం జారికిందవడితే, వ్యంగ్యంగా..."మీరుమాల" అని హాస్యం చేశాడు. వెంటనే జాషువా "అవును మాదిగా..." అని బదులిచ్చాడట.

తొలిరోజుల్లో జాషువా అగ్రకుల అహంకారాన్ని ద్వేషించాడు. దానిలోని నిభిడీకృతపోకడలైన సన్మాన సత్కారాలకు లోబడటం వింతే? ఎంతైనా 'గబ్బిలం' కావ్యకర్తకదా!

సాహిత్యం మీదా... కవిత్వం మీదా... జాషువాకు ప్రగాఢమైన కొన్ని సిద్ధాంతాలున్నాయి. రాజు ఒక రాజ్యాన్ని జయింపవచ్చు కానీ, సమాజ శ్రేయస్సును నిరంతరం కాంక్షించే కవి నిర్మించే రాజ్యం గొప్పదీ... శాశ్వతమైనదీ అని జాషువా తన 'కొత్తలోకం'లో ఇలా అన్నాడు.

"రాజు మరణించెనొకతార రాలిపోయె
కవియు మరణించెనొకతార గగనమెక్కె
రాజు నివసించె వీధి విగ్రహములందు
సుకవి జీవించె ప్రజల నాలుకలయందు"...

✪



వాటా అడిగాం... ససేమిరా అంటున్నాడు?

మేం మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట మండలం చందాపూర్ గ్రామంలో నివసిస్తున్నాం. మొదట్లో మాచారంలో ఉండేవాళ్లం. అదే మా సొంతూరు. ఈ గ్రామం మహబూబ్‌నగర్ జిల్లాకు చెందినదే. అక్కడ మాకు ఆరెకరాల భూమి ఉంది. అది మా తాతగారు సంపాదించారు. ఆ ఊరినుంచి వచ్చేయడంతో మా పెదనాన ఆ భూమిని సాగుచేసేవాడు. మేం ఏటువంటి అభ్యంతరమూ తెలుపలేదు. ఇప్పుడతను ఆ భూమిని సాగుచేయట్లేదు. వాటా అడిగితే "గత 20 సంవత్సరాల నుండి నేనే సాగుచేసుకుంటున్నా, ఇప్పుడొచ్చి వాటాఇవ్వాలని గొడవ చేస్తున్నారా? ఎట్టిపరిస్థితుల్లోనూ వీలుకాదు" అంటున్నాడు. కనీసం అందులో పండిన దాన్యంలో అయినా వాటా ఇవ్వాలనడిగాం. ససేమిరా అన్నాడు. కోర్టులో కేసు వేయవచ్చా. దయచేసి మా తాత గారు సంపాదించిన ఆస్తిలో వాటా వచ్చే సలహా ఇవ్వగలరు.

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

-ఎపిఆర్ రేణు, చందాపూర్, అచ్చంపేట.

ఆ భూమి మీ తాతగారు సంపాదించారు. దానిలో మీ నాన్నగారికీ, వారి ద్వారా మీకూ వాటా ఉంటుంది. మీరు భాగాల పంపిణీ దావా వేసుకోవలసి ఉంటుంది. ఆస్తిలో వాటానేకాక దాని మీద వచ్చే ఫలసాయంలోనూ వాటా అడగొచ్చు. అతను మీ భూమిని ఎన్నాళ్లనుంచి సాగు చేసుకుంటున్నాడో లెక్కకట్టండి. ఆ డబ్బునూ మీరు పొందవచ్చు. ఈ దావాకు ప్రత్యేకంగా గడువేమీ లేదు. ఎన్ని సంవత్సరాల తరువాత అయినా భాగ పంపిణీ కోసం దావా వేసుకోవచ్చు.



ఇంటి సంగతులు

హేమ



ఈ ఒక్కసారే ప్లీజ్...

"సౌమ్యా... ఇంత రాత్రిపూట పెరట్లో తచ్చాడుతున్నావేంటే"

"ఫోన్లో మాట్లాడుతున్నానమ్మా. ఇంపార్టెంట్ కాల్"

''నీ బొంద... ఇంటర్మీడియట్ చదువుతున్న నీకు ఇంపార్టెంట్ కాల్సేముంటాయే... ఆ రాహుల్‌గాడితోనేనా నువ్వు మాట్లాడేది. నీకెన్ని సార్లు చెప్పాను వాడికి ఫోన్ చేయొద్దని"

"అతనే చేశాడమ్మా, అని చెబుతూనే రాహుల్ నేను తర్వాత చేస్తాను బాయ్" అంటూ ఫోన్ కట్‌చేసింది సౌమ్య.

"ఇంకోసారి వాడికి ఫోన్ చేశావంటే బాగుండదు చెబుతున్నాను'' అంటూ లోపలికెళ్లిపోయింది శాంతి. ఆమెననుసరించింది సౌమ్య.

ఎందుకో మమ్మీకి అతనంటే ఇష్టముండదు. మరి నాకు... ఇష్టమే గానీ... ఒక్కోసారి మాత్రం కోపమొస్తుంది. అవును. సీరియస్‌గా చదువుకుంటున్న సమయంలోనే మొబైల్ రింగవుతుంది. చాలా డిస్టర్బెన్స్. 'బుద్ధిగా చదువుకోవాల్సిన వయస్సులో ఈ తలనొప్పంతా ఎందుకు పెట్టుకుంటావ్...' మమ్మీ మాటలు గుర్తొచ్చాయామెకు. నిజమే. ఈ గోలంతా ఎందుకు... కానీ అతనితో మాట్లాడకుండా ఉండగలనా. ఉండాలి. తప్పదు. అతనీసారి ఫోన్ చేస్తే ఈ విషయమే చెబుతాను. నో... అతను ఫోన్ చేసే వరకూ నేను ఎదుచూడలేను. ఇప్పుడే అతనికి ఫోన్ చేస్తాను. నన్ను మర్చిపోవాలని చెప్పేస్తాను. అనుకుంటూ ఓ నెంబర్ దయల్‌చేసింది సౌమ్య. అవతలి వ్యక్తి లిఫ్ట్ చేశారో లేదో...

"రాహుల్, నువ్వు నాతో మాట్లాడడం మమ్మీవాళ్లకు ఇష్టంలేదు. నాకూ డిస్టర్బెన్సుగానే ఉంది. సో మన ఫ్రెండ్‌షిప్‌కిక్కడితో ఫుల్‌స్టాప్ పెట్టేద్దాం. నువ్వు నాకు ఫోన్‌చేయకు ఓకే" అవతలిమనిషి సమాధానాన్ని వినాల్సిన అవసరమేలేనట్లు టక్కున ఫోన్ కట్టేసింది.

రోజులు గడుస్తున్నాయి.

"ఛ... వారం గడిచిపోయింది. ఇడియట్ ఫోన్ చేయనేలేదు. చేయొద్దు అన్నంత మాత్రాన అలా ఉండిపోవడమేనా? ఇన్నాళ్ల స్నేహం ఏమైనట్లు?" పుస్తకం ముందు కూర్చున్న సౌమ్య ఆలోచనలిలా సాగిపోతున్నాయి. ఏకాగ్రత కరువైంది. తనకెంతో ఇష్టమైన కార్టూన్ నెట్‌వర్క్‌నీ చూడలేకపోతోంది. రాహుల్‌తో మాట్లాడాలన్న కోరికను చంపుకోవడం సౌమ్యకు చాలా కష్టంగా ఉంది. మనసు ఆమె మాట వినట్లేదు మరి. ఆలోచనలన్నీ రాహుల్ గురించే. ఇన్నాళ్లూ సరే... రేపు నా పుట్టినరోజుకదా. చేయకుండా ఎలా ఉంటాడో నేనూ చూస్తాను అనుకుంటూ మెల్లగా నిద్రలోకి జారుకుంది.

అర్ధరాత్రి ఫోన్ రింగైంది. 'హాపీ బర్త్‌డే టు యూ' అంటోంది సంధ్య. ఆ తరువాత ఓ గంట వరకు ఆ అమ్మాయికి కాల్స్ వస్తూనే ఉన్నాయి. రాహుల్ నుంచి తప్ప. ఆమె మనసంతా ఏదోలా ఉంది. ఇక ఆగలేకపోయింది. ఓ నెంబర్ దయల్ చేసింది.

"స్టుపిడ్... ఇవ్వాళ నా బర్త్‌డే నువ్వెలా మర్చిపోయావ్. ఫోన్‌చేయాలని తెలీదా..."

***

''ఈ రోజు పొద్దున్నే నిద్రలేవాలి. వాకింగ్‌కెళ్లాలి. స్వీట్స్, ఐస్‌క్రీమ్స్ తినకూడదు" పడుకోబోయే ముందు ఇలా అనుకోవడం అనుపమకు కొత్తేం కాదు. ఐదుగంటలకు అలారం మోగగానే మరో ఆలోచనకు తావివ్వకుండా దాన్ని ఆఫ్‌చేస్తుంది. ఈ ఒక్కసారే... అనుకుంటూ ముసుగుతన్నేస్తుంది. ఆమె ప్రమేయం లేకుండానే ఆమె కాళ్లు క్యాంటీన్ వైపు పరుగుతీస్తాయి. స్వీట్స్, కేక్స్, ఐస్ క్రీమ్స్ వీటిని చూడగానే అనుపమ మనసాగదు. 'ఈ ఒక్కసారే. ఇంకోసారి తినను' ఇలానే అనుకుంటుంది అన్నీ లాగించేస్తుంది. తీరా తినేసిన తర్వాత 'ఎందుకు తిన్నానబ్బా?' అని గంటలు గంటలు బాధపడుతుంది. ప్రతిరోజూ ఇదే తంతు.

***

"ఇంకోసారెప్పుడూ ఈ పని చేయను" ఈ మాట అనుపమలాంటి వారికి ఊతపదం. 'ఇదే చివరిసారి' ఆ పనిని చేసిన ప్రతిసారీ వారనుకునే మాట ఇదే. దీనికంతటికీ కారణం మనసును ఆధీనంలో ఉంచుకోకపోవడం. ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలంటే ఎవరైనా చేయాల్సిన మొదటి పనిదే. దీనిలో విజయం సాధిస్తే... ఏ పనిలోనైనా సఫల మవ్వగలరు. మన మనసు ఆధీనంలో లేకపోతే... ఏమౌతుంది? విజయాన్ని పొందినా దాన్ని చివరివరకూ నిలుపుకోలేం.

అందుకే ఏ రంగంలోని వారైనా తమ మనసును ఆధీనంలో ఉంచుకోవాలి. ఆ తర్వాతే ఏ పనైనా... పనులు ముఖ్యమైనవే కాదనట్లేదు. కానీ మీ మనసు అంతకంటే ముఖ్యమైనది మరి! అందుకే ముందు మనసును జయించాలి. ఏమంటారు?

"ఛీ... బతికుండి ఎవర్ని ఉద్ధరించాలి"

"ఇలా ఛస్తూ బతకడం కన్నా ఒక్కసారిగా చావడం మేలు"

"ఇంత అవమానాన్ని తట్టుకోవడం నా వల్ల కాదు"

ప్రతి ఒక్కరికీ జీవితంలో కొన్ని బలహీన క్షణాలెదురవుతూ ఉంటాయి. ధైర్యంగా ముందడుగేసేవారు కొందరైతే... మరి కొంతమంది పైవిధంగానే ఆలోచిస్తారు. ఈ ఆలోచనా ధోరణికి అడ్డుకట్ట ఎలా వేయాలి? ఇటువంటి పరిస్థితులలో ఎలా ఆలోచించాలి? తెలుసుకోవాలంటే....

తంగెళ్లపల్లి కనకాచారి

ఆలోచనా ధోరణి

అది హుస్సేన్‌సాగర్... కెరటాలు చల్ల గాలుల్ని తరుముతున్నాయి. పరుగులు తీసే నగర జీవితానికి సాక్ష్యంగా... బుద్ధుడు గంభీరంగా నిల్చున్నాడు. ఎవరి పరుగు వారిది. ఎవరు ఎందుకు ముందుకు దూసుకుపోతున్నారో ఎవరికీ తెలీదు. ఎడతెరిపిలేకుండా రద్దీ. ఎవర్నీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

అప్పుడు సమయం ఉదయం 11 గంటలు. ఓ మహిళ అన్యమనస్కంగానూ, ఆందోళనగానూ, వేగంగానూ అడుగులేస్తోంది. ఫుట్‌పాత్‌పై నడుస్తోంది. ఆమె కళ్లవెంట ఎడతెరిపి లేకుండా కన్నీరుబుకుతోంది. చాలా నీరసంగా ఉందామె. దాదాపు పడిపోతుందేమో అన్నట్లుగా నడుస్తోంది. పట్టు తప్పి తూలిపడబోయింది. ఎలాగోలా శక్తినంతా కూడగట్టుకుంది. అలానే కదలకుండా ఓ పావుగంట నిల్చుంది. హుస్సేన్‌సాగర్‌లోకి చూస్తోంది. మధ్య మధ్య భయంభయంగా దిక్కులు పరికిస్తోంది. నన్నెవరూ గమనించలేదు... అనుకుంది కాబోలు... సాగర్‌లోకి దూకబోయింది. ఇంకో సెకనులో ఆమె దూకేసేదే... అప్పుడే ఆమెకు లీలగా వినిపించిందో గీతం. అదో చైతన్య గీతం. ఆమె తలెత్తి చూసింది. ఆమెకెదురుగా శ్రీ శ్రీ విగ్రహముంది. అక్కడ చాలామంది గుమిగూడారు. ఎవరో ఎలుగెత్తి పాడుతున్నారు.

"ఆ చల్లని సముద్రగర్భం దాచిన బడబానలమెంతో..." పాట ముగిసింది. మళ్లీ మరోగీతం "పతితులాగ భ్రష్టులారా బాదాసర్పద్రుష్టులారా... అదిగదిగో వస్తున్నాయి. జగన్నాథ రథచక్రాల్...."

తాను నిలబడిన చోటు నుంచి కదిలిందామె. రోడ్డు దాటింది. గుంపు కనిపిస్తున్న దిశగా నడుస్తోంది. ఓ చైతన్య గీతం... చల్లని గాలిలా, ఆలంబనగా తనను తాకిన అనుభూతి. ఆ సందడికి కారణం... ఆరోజు శ్రీశ్రీ జయంతి కావడం.

సమావేశం గంటకుపైగా సాగింది. ఓపిగ్గా అలానే నిల్చుని విన్నదామె. అటు తర్వాత అందరూ చెల్లాచెదరయ్యారు. ఆ పాటలు పాడిన వ్యక్తి మైదానంలో ఓ చెట్టు నీడన నిల్చున్నాడు సిగరెట్ పీల్చుతూ.

"నమస్తే, మీ పాటలు బావున్నాయండీ" పలకరించింది.

"చాలా థ్యాంక్స్.... మీరెవరు"

"సాగర్‌లో దూకుదామని వచ్చా... మీ పాటలు విని ఆగా" అంది నేరుగా విషయాన్ని ప్రస్తావిస్తూ.

ఉలిక్కిపడ్డాడతను. సరదాగా అందేమో... అని మనస్సును సర్ది చెప్పుకున్నాడు. "చెప్పండీ" అన్నాడు నవ్వుతూ.

"నిజమండీ, చచ్చి పోవాలనుకున్నాను, శ్రీశ్రీ అన్నట్లు జగన్నాథ రథచక్రాలు వస్తాయంటారా" అంది.

"వచ్చాయి కదా, మీరు చూడలేదా? ఆలంబన కరువైన మనుషులకు ఓ స్ఫూర్తినిచ్చేదీ, కన్నీటిని తుడిచి, సేదతీర్చేదీ పాటేగా, ఆ రూపంలో వచ్చాయి జగన్నాథ రథచక్రాలు. ఐనా మీరు చావడం సాధ్యం కాదు" అన్నాడు

"ఎందుకు?"

"ఎందుకేంటి? మీరు ఆలోచిస్తున్నారు. ఆలోచించే వాళ్లు చావడం కుదర్దు, వారి వివేకమే వార్ని, కాపాడుతుంది".

"మనుషులపై అంత నమ్మకమేంటి మీకు"

"మనుషులపైనే కాదు, సత్యం పైనే"

"ఎంత రంధ్రాన్వేషణ చేసినా ఫలితం ఆత్మహత్య చేసుకోవడమే అని తేలుతుంది. ఈ ఆలోచన మరణానికి దారి తీయదా?"

"ఇక్కడ మరో విషయం ఉంది. ధనాత్మక ఆలోచనా ధోరణి వైపు మొగ్గి ఆలోచించాలి. బతికే అవకాశాల్ని, వెలుతురు దారుల్ని అన్వేషించాలి. అప్పుడే విశ్వాసమొస్తుంది. నమ్మకం ఏర్పడుతుంది. అదే జీవితాన్ని నిలుపుతుంది. మనిషి తన విలువైన బతుకుని పోరాటస్ఫూర్తిగా తీసుకోవాలి. ఆనందాన్ని అనుభవించాలి. అనుభూతుల్ని పంచుకుంటూ సాగిపోవాలి. వికాసం ఇవ్వలేని యాంత్రికత వద్ద ప్రేమల్ని, ఆత్మీయతల్ని వెతకాలి"

"మనచుట్టు అవి మృగ్యమైనపుడే కదా, నిర్వేదం"

"పరిధిని మనం ఏర్పర్చుకుంటున్నాం. మనదృష్టి విశాలమైనపుడు, మన పరిధి పెరుగుతుంది.
విశ్వ ఆత్మల సమ్మేళనంలో, విశ్వరూపుడుగా ఎదిగినపుడు స్వేచ్ఛా విహంగాలు మొలుస్తాయి. అవి బతుకును పూలబాటలా మలుస్తాయి"
అని చెబుతున్న అతణ్ని అలాగే చూస్తుండి పోయిందా అమ్మాయి.



"నేను చనిపోవాలి. బతికుండి ఎవర్ని ఉద్ధరించాలి. ఈ బతుకు బతికి ఏం లాభం" అనుకునే వారు మనలో చాలామంది ఉంటారు. జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఇలాంటి బలహీన క్షణాలు ఎదురయ్యే ఉంటాయి. చచ్చేం సాధిస్తాం చెప్పండి. అందుకే ప్రతి విషయాన్నీ పాజిటివ్‌గా తీసుకోవాలి. ఆలోచనా పరిధిని పెంచుకోవాలి. పోరాట పటిమను అభివృద్ధి చేసుకోవాలి.

సీరియల్

గొల్లపూడి నారాయణరావు

గతవారం

భర్త మందలింపుతో కన్నీళ్ల పర్యంతమౌతుంది రంగనాయకమ్మ. పటేలు పొలాన్ని చూసి జాలిపడతాడు కోదండరాంరెడ్డి. పటేలు రజాకార్లతో చేతులు కలిపాడన్న విషయం తెలుసుకుని బాధపడతాడు. ప్రతాపరెడ్డి గ్రామానికి తిరిగొస్తాడు. గ్రామస్థులంతా కలిసి రజాకార్లను తరిమికొడతారు.

(27 వ భాగం)

"ధాం" అనే మోత ఆ ప్రదేశమంతా మారుమోగింది. తుపాకీ మోత వినిపించగానే ప్రజానీకమంతటికీ రక్తం ఉరుకులెత్తింది. వీరావేశంతో ముందుకురికారు. ఖాన్ సాహెబ్ చుట్టూరా కమ్ముకున్నారు.

ఖాన్ సాహెబ్ మాత్రం తుపాకీని కొరివిమాదిరి తిప్పుతూ కాల్చనారంభించాడు. ధాం, ధాం, ధాం అనే మోతలతో చెవులు దిబ్బళ్లు పడిపోతున్నాయి. తూటా దెబ్బలు తగిలినవారంతా కెవ్వున కేకలేస్తూ భూమ్మీద పడిపోతున్నారు. పడిపోయినవారి మీదుగా ఎగిరి దూకుతూ ప్రజానీకం ముందుకు నెట్టుకునిపోతోంది.

అప్పటికే యాదవరెడ్డి ఒకవైపుగా, ప్రతాప్‌రెడ్డి మరొకవైపుగా ఖాన్ సాహెబును సమీపిస్తున్నారు. ముందుగా యాదవరెడ్డి కర్రదెబ్బ ఖాన్ సాహెబు బుర్రపై పిడుగులా పడింది. ఖాన్ సాహెబు విరుచుకుపడ్డాడు. కిందపడ్డవానిపై నూరు కర్రలు, నూరు ఈటెలు ఒక్కసారిగా వచ్చిపడ్డాయి. ఖాన్‌సాహెబు పూర్తిగా స్పృహ తప్పి పడిపోయాడు. అప్పటికే రజాకార్లు సావుళ్లు దాటి శక్తికొద్దీ పరుగులు తీస్తున్నారు.

* * *

అప్పటికప్పుడే ఈ వార్త చుట్టుపక్కల గ్రామాలవారందరికీ తెలిసిపోయింది. వారంతా తెలుగుగడ్డ వీరుల సాహసాలను గురించి రకరకాలుగా చెప్పుకోనారంభించారు.

"తెలుగుగడ్డ ప్రజలు రజాకార్లను తరిమివేశారట. ఏమి సాహసవంతులయ్యా"

"పఠాన్ ఆఫీసర్ను చంపి పారేశారట!"

"అతడు మహాలావు ఆజానుబాహుడటలే. పట్నం నుండి మొన్ననే మిలట్రీ హవల్దార్‌గా వచ్చారట!"

"ఏమిటీ? అతడి దగ్గర ఇంకా తూటాలు మిగిలున్నాయా?"

"అహా.. అతడి చేతిలో తుపాకి తూటాలు ఉండగానే కొట్టి పారేశారంటే మాటలేనా?"

"మరేమిటనుకున్నారు? ప్రాణాలకు తెగించి వెళ్లి వాణ్ని చంపేశారు"

"అహా.. ఏం ధైర్యం, ఏం సాహసం?"



"తెలుగుగడ్డ వాళ్లు ఈ ప్రాంతానికెంతో పేరు తెచ్చారు" ఈ విధమైన సంభాషణలు గ్రామగ్రామానా సాగుతున్నాయి. చుట్టుపక్కలవాళ్లు ఈ మహా దృశ్యాన్ని చూడటానికై గుంపులుగా వస్తున్నారు. చూసి వెళ్తున్నారు.

ఆ రోజున తెలుగుగడ్డ వీధులన్నీ పొరుగూళ్ల జనంతో కిటకిటలాడి పోతున్నాయి. తుపాకి దెబ్బలు తగిలిన వారిళ్లముందు జనం ఇసుకవేసినా రాలనంతగా మూగారు. యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలను చూసి మాట్లాడించి గొప్పగా అభినందించి పోతున్నారు.

అప్పటికి పొద్దుగూకింది. ప్రతాప్‌రెడ్డి, యాదవరెడ్డి, ఇంకా కొందరు గ్రామముఖ్యులు కలిసి తుపాకి దెబ్బలు తగిలిన వారందరి ఇళ్లకు వెళ్లి, వారిని పరామర్శించారు. చివరికి కైలాసం ఇంటికెళ్లారు.

కైలాసం మంచంమీద పడి ఉన్నాడు. మంచం చుట్టూరా అతడి భార్య, తల్లి, తండ్రి కూర్చుని కళ్లనీళ్లు పెట్టుకుంటున్నారు. ప్రతాప్‌రెడ్డి మంచం సమీపంలో నిలబడి "కైలాసం" అని పిల్చాడు.

కైలాసం పలుకలేదు. కైలాసం తండ్రి పరమేశం బావురుమని ఏడ్చాడు. "చావడానికి సిద్ధంగా ఉన్నాడు దొరో" అన్నాడు రుద్ధకంఠంతో.

ప్రతాప్‌రెడ్డి వంగి కైలాసం ముసుగు తొలగించాడు. చేయిపట్టుకుని చూశాడు. నాడి దొరకలేదు. తర్వాత కైలాసం దేహమంతా నిమిరాడు. చన్నీళ్లకుండ మాదిరిగా చేతికి తగిలింది.

"కైలాసం చనిపోయాడు" అన్నాడు ప్రతాప్‌రెడ్డి నిట్టూరుస్తూ.

ఆ మాటలతో కైలాసం భార్య, తల్లి, తండ్రి ముగ్గురూ ఒక్కసారిగా గొల్లుమని ఏడ్చారు.

"పాపం! ఒక్కగానొక్క కొడుకు"

"ఆ ఒక్కణ్నీ పెట్టుకుని ముసలి ప్రాణాలు రెండు జీవిస్తున్నాయి"

"వాళ్లకు ఇక దిక్కెవరు?"

"వాళ్లు కాకపోతే భార్యకు మాత్రం దిక్కేమిటి?"

"నిజమే పాపం! అది మొన్ననే కదూ సంసారానికొచ్చింది" అక్కడివారంతా ఈ విధమైన సానుభూతి మాటలను ప్రకటిస్తున్నారు.

కోదండరాంరెడ్డి మాత్రం "మన గ్రామ రక్షణ కోసం కైలాసం ప్రాణాలర్పించాడు. అతన్ని మనమందరం గౌరవించాలి" అన్నాడు.

"చచ్చిపోయాడు గదా? మనం గౌరవించేదేమిటి?" అన్నాడు బ్రహ్మారెడ్డి.

"అది కాదోయ్, అతడికి సమాధి కట్టిద్దాం" అన్నాడు కోదండరాంరెడ్డి. అతడి మాటలను అందరూ సమర్థించారు.

అప్పటికప్పుడే పొరుగూరి బ్యాండుమేళాన్ని పిలిపించారు. ఆ రాత్రి తెల్లవార్లూ కైలాసం శవానికి పూలదండలు వేసి ఊరేగించారు.

తెల్లవారి బారెడు పొద్దెక్కేప్పటికల్లా కైలాసం శవం మట్టి కింద పడిపోయింది. ఆ

సాయంత్రానికల్లా కైలాసం శవాన్ని పూడ్చిన స్థలంలో తెల్లని సమాధి రూపొందింది. సమాధి నెత్తిన సంగం జండా ఎర్రని కాంతులతో మిరుమిట్లు గొలుపుతూ కనిపించింది.

కైలాసం జ్ఞాపకార్థం గొప్ప బహిరంగ సభ ఏర్పాటైంది. ఆ మహాసభకు రాజారెడ్డి వచ్చాడు. ఆయన మహాసభలో ప్రభుత్వ నిరంకుశ పరిపాలనా విధానాలను గురించి ఉద్రేకంగా ఉపన్యసించాడు.

ప్రతిసంవత్సరమూ ఇదే రోజున కైలాసం జ్ఞాపకార్థంగా అంతా ఇక్కడ సమావేశమవుతుండాలని చెప్పాడు. ప్రభుత్వ దమననీతికి ప్రాణాలర్పించిన అమరజీవి కైలాసానికి జోహారులర్పించాలని చెప్పాడు.

ఉపన్యాసానంతరం బుర్రకథ చెప్పారు.

✻ ✻ ✻

మధ్యాహ్న సమయం.

సోమిదేవమ్మ వంట వనంతా పూర్తిచేసుకుని మధ్య హాలులోకొచ్చింది. అటకపై కూర్చున్న భర్తవంకకు తలెత్తి చూస్తూ.....

"ఏమండీ, ఇకనయినా దిగివద్దురూ?" అందామె.

సుబ్రహ్మణ్యశాస్త్రి అటకపై పద్మాసనం వేసుకుని కూర్చున్నాడు.

కృష్ణనామస్మరణలో మునిగిఉన్న అతడికి భార్య మాటలు వినిపించాయి. నెమ్మదిగా కళ్లు తెరిచాడు. తలూపాడు. "మళ్లీ వచ్చావూ" అన్నాడు.

"అయ్యో అదేమిటండీ భోంచేయరూ?" అందామె.

''ఏమేవ్, నీకు నేను బతకడం ఇష్టంలేదల్లే ఉంది"

"ఏమిటండీ మరీ ఇదైపోతున్నారు. భోజనం మానుకుంటారా ఏమిటి?"

"మరి నన్నేం చేయమంటావు చెప్పు?"

''అన్నీ అప్రాచ్చాలు మాట్లాడతారెందుకూ? భోంచేసి తిరిగి అటకెక్కి కూర్చుందురుగాని రండి"

"ఇదిగో చెప్పేది నీక్కాదూ? ఏమైనా సరే అటక మాత్రం దిగను''

"ఎట్టాగండి మీతోను? ఆ వెధవ రజాకారు మూక వచ్చారాయెను. పారిపోయూరాయెను. ఇంకా మీరు అటక అంటిపెట్టుకుని ఎన్నిరోజులిలా కూర్చుంటారు"

"ఎన్ని రోజులయినా సరే..."

"బాగుందిలెండి మీ వరస. ఎవరైనా వింటే నవ్విపోతారని ఉండనక్కర్లేదూ?"

"నవ్వనీ, నాకేమిటి?"

"ఇప్పటికే ఊరంతా మిమ్మల్ని చెప్పుకుని నవ్వుతున్నారు లెండి"

"వాళ్లెవరో నవ్వుతున్నారని నా ప్రాణాలు తీసుకోమంటావా?"

"అబ్బబ్బా! ఇంతలోనే మీ ప్రాణాలు ఎవరు తీసుకుపోతున్నారండీ"

"నీకేం తెల్సునే పిచ్చిమొద్దా? రజాకార్లు రావడం ఎంతసేపు? పోవడం ఎంతసేపు? ఇకనుండి వాళ్లు లారీలు వేసుకుని వస్తారట గదూ?"

''వస్తే మాత్రం ఏమండీ? మన ఊళ్లో సంగం వాళ్లున్నారు గదా? రాజాకార్లు వస్తే మళ్లీ తరిమిపారేస్తారు"

''సరేలే. అన్ని వేళలూ మనవేనా ఏమిటి? జయాపజయాలు ఎప్పుడూ ఒక్కరివి గాదు"

''ఇంతకూ మీరేమంటారు?"

"దిగి రానంటాను" అన్నాడతడు.

ఆ ఎ ా ం

కంటివెంట నీరు టపటపా రాల్చింది. "చూడండి, ఈ రండు రోజుల నుండి మీతోపాటు నేనూ ఉపవాసమే చేస్తున్నాను. మీరు మహారాజులా జపం చేసుకుంటూ కూర్చు న్నారు. నాకు ఇంటెడు చాకిరీ తప్పడం లేదు. ఒళ్లు అలసిపోయిందండీ. కళ్లు తిరుగుతున్నాయండీ దిగివద్దరూ'' అంటూ బతిమాలింది.

"నిన్ను నేను తినొద్దన్నానటే? నా కోసం నీవు ఉపవాసాలెందుకుండాలి?"

''మీరు తినకుండా నేనెలా తినిచావనండి? నా కోసమైనా నాలుగు మెతుకులు తినిపోండీ" అందామె.

ఆమె మాటలతో శాస్త్రి మనసు కొద్దిగా కరిగింది. ఒక నిర్ణయానికొచ్చాడు. నెమ్మదిగా లేచి అటకకు అమర్చిన నిచ్చెనపై కాలుపెట్టి దిగబోతున్నాడు. అంతలోనే వారి పిల్లలిద్దరూ గంతులువేస్తూ లోపలికి వచ్చారు.

"నాన్నాలూ, లజాకాల్లు వత్తున్నాలూ" అనరిచారు. దాంతో శాస్త్రి దిగేవాడల్లా ఆగిపోయాడు. కళ్లు పెద్దవి చేసి పిల్లల వైపుకు చూశాడు.

''నిజంగానే వస్తున్నారటరా?'' అడిగాడు.

"నిజంగానే వత్తున్నాలు నాన్నాలూ, దాక్కోండి" అన్నారుపిల్లలు. చప్పట్లు చరుస్తూ గంతులు వేయసాగారు.

శాస్త్రి కంగారుగా తిరిగి అటకపైకెక్కాడు.

"అయ్యయ్యో మళ్లీ ఎక్కుతున్నారేంటండీ" అంటూ నోరు బాదుకుంది సోమిదేవమ్మ.

"నాన్నలూ, దాక్కోండి" అని పిల్లలు అరుస్తున్నారు.

సోమిదేవమ్మకు అమితంగా కోపం ముంచుకొచ్చింది. దాంతో పిల్లలిద్దరినీ పట్టుకుని చెరి రెండు చురకలు అప్పజెప్పింది. దాంతో పిల్లలిద్దరు గీతగోవిందం ప్రారంభిస్తూ బయటికెళ్లిపోయారు.

సోమిదేవమ్మ తిరిగి భర్త వైపుకు చూసింది. "ఒట్టిదేనండీ, పిల్లవెధవలు అబద్ధాలు చెప్పారు. దిగిరండి" అందామె.

"ఏమైనా సరే నేను మాత్రం కిందికి దిగిరాను"



"చూడండి, ఇంత భయస్థులు ఇక్కడ ఉండడం ఎందుకు?"

"ఇక్కడ ఉండక ఎక్కడికి పోవాలనీ?"

''యూనియన్‌లో మా అన్నయ్యా వాళ్లున్నారు గదండీ, అక్కడికెళ్దాం"

''చాల్లే. మాట్లాడితే అన్నయ్య గారిల్లంటావు. అక్కడేం దాచిపెట్టావేమిటి మాలావుగా?"

"ఇక్కడ నుండి కదలక పోవడానికి మీరేం దాచి పెట్టుకున్నారని"

''ఏదో దాచి పెట్టుకున్నాలే. నీ కెందుకూ?'' అన్నాడు. సమీపంలో ఉన్న ట్రంకుపెట్టెపై చేయివేసి గట్టిగా పట్టుకున్నాడు.

''ఏమున్నాయండీ ట్రంకులో? వందలకొంధలు ఉన్నట్లుగా ట్రంకువొదిలి రానంటారేమిటీ?"

"వందలూ లేవు, వేలూ లేవు కాని నెమ్మదిగా మాట్టాడవే. ఎవరైనా వినిపోతారు?"

''చాల్లెండి మరీ ఏడిపించుకుని తింటున్నారు. మీరిట్లాగే చేస్తుంటే పిల్లలను తీసుకుని మా అన్నయ్య గారింటికి వెళ్లిపోతాను" అంది.

ఆ మాటలతో శాస్త్రి బెంబేలు పడిపోయాడు. "నన్ను ఒక్కడినీ వదిలి వెళ్తావుటే?" అన్నాడు జాలిగా.

"వెళ్లక ఏం చేయను? మీరిలా వేపుక తింటుంటేను. ఈ సాయంత్రమే వెళ్లపోతాను" అందామె.

"వెళ్లకే, నీకు చెప్పినట్లు వింటాగా, భోంచేస్తాగా"

''అయితే దిగిరండి'' అందామె నవ్వుతూ.

"అదిగో మళ్లీ దిగిరమ్మంటున్నావు"

"చెప్పినట్లు వింటానన్నారు గదండీ"

''భోంచేస్తానన్నాను గాని దిగొస్తానన్నానా?"

"కిందికి రాకుండా ఎలా భోంచేస్తారు?"

"భోజనం పెట్టి పైకి అందించు. ఇక్కడే కూర్చొని తింటాను"

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

కె శివలీల

కృషి ఉంటే...

"ఏయ్... ఏమయిందిరా నీకు... ఎవర్‌గ్రీన్ హీరోలా ఉండేవాడివి... చీకేసిన తాట్టెంకలా తయారయ్యావ్... అనలేంటి సంగతి. అమ్మో అంత కోపంగా చూడకురా... అయిందేదో అయిపోయింది. అంతా మర్చిపోరా... నువ్వెక్కడుంటున్నావో సరిగ్గా చెప్పి ఏడవొచ్చుగా... లాండ్‌మార్క్‌ సహా అడ్రస్ ఇవ్వొచ్చుగా, ఈ అపార్ట్‌మెంటు వెతుక్కుంటూ వచ్చేసరికి నా తలప్రాణం తోకకొచ్చింది. ఇంత శ్రమపడి నిన్ను చూడాలనొస్తే కనీసం పలకరించడానికీ మనసొప్పట్లేదా......" చెవికోసిన మేకలా అరుస్తూనే ఉన్నాన్నేను. అయినా వాడు ఉలకడు, పలకడు.

ఈ మౌనవ్రతానికి కారణమేంటో... నాకు అంతుపట్టట్లా... రాజుగాడు, నేనూ క్లోజ్ ఫ్రెండ్స్... డిగ్రీలో మూడుసంవత్సరాలు చాలా కలిసిమెలిసి ఉండేవాళ్లం. ఎక్కడికెళ్లినా కలిసే వెళ్లేవాళ్లం. మరి ఇప్పుడెందుకో ఇలా ప్రవర్తిస్తున్నాడు వీడు... నేను కనిపిస్తే చాలు ఆముదం తాగినట్లు ముఖం పెడుతున్నాడు. పొరబాటున ఎక్కడైనా ఎదురైతే ముఖం చాటేస్తున్నాడు అని వాపోతున్నాడు నిశాంత్. అసలేమయింది? నిశాంత్ మాటల్లోనే...

చదువులోనూ అల్లరిలోనూ ఇద్దరమూ ముందుండే వాళ్లం. డిగ్రీ మూడు సంవత్సరాలు మూడు రోజుల్లా గడిచాయి. ఇద్దరమూ ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరాలనుకున్నాం. విధి వక్రీకరించిందో, వాడి కృషి లోపించిందో తెలీదుగానీ... నాకు యూనివర్సిటీ కాలేజీలో సీటొచ్చింది. వాడికి ప్రయివేటు కాలేజీలోనైనా... ఉహు... మేమనుకున్న ప్రకారమైతే... అతనికోసం, అతని స్నేహంకోసం నేను సీటొదులుకోవాలి. నేనందుకు రెడీ అయినా... మనవాడిది చాలా విశాల హృదయం... అలాంటి ప్రామిస్‌లనస్సలు పట్టించుకోడు... ఏ కోశానా వాడు దీనికి ఒప్పుకోడు... అయినా వాడి ముందు ఈ ప్రస్తావన తీసుకురావడానికి నేనూ ధైర్యం చేయలేదనుకోండి. ఎందుకంటే స్నేహం పేరుతో వచ్చిన సీటొదులుకుంటే మావాళ్లు చంపేయరూ... వాడు ఇంతకుముందులా నాతో మాట్లాడకపోవడమే చాలా బాధగా ఉంది" అంటూ శూన్యంలోకి చూస్తున్నాడు నిశాంత్. బహుశా మళ్లీ ఆ పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకోవడంలో మునిగిపోయాడేమో...

మరి రాజు పరిస్థితో...

"ఎంట్రన్స్ పరీక్షలో నేను సంపాదించానో ర్యాంకు. పేపరు చూడగానే మా నాన్నగారు శాంతంగా నావైపు చూశాడు. 'పోనీలేరా బాధపడకు' అంటాడనుకున్నా. రాంగ్ ఎక్స్‌పెక్టేషన్... పిచ్చ తిట్లు తిట్టాడు. అయనకు తోడు మా అన్నయ్య సన్నాయి నొక్కులొకటి. ఈ సంక్షోభ సమయంలో మనమేం మాట్లాడకూడదు. కొన్ని రోజులు నా చెవులు నావికాదనుకుంటే సరి. వారం రోజులు గడిచింది. ఇంట్లోనే ఉంటే... అమ్మో కనిపిచ్చినప్పుడల్లా నాన్నతో తిట్లుతినడమా...ఆ ఓపిక నాకు లేదు. అందుకే ఉద్యోగం వెతుక్కుంటానంటూ మా అన్నయ్య దగ్గరికొచ్చాను. మీకు చెప్పనేలేదు కదూ. మా అన్నయ్య హైదరాబాద్‌లో ఉంటారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. మా చెల్లి ఎంసెట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుంటోంది. అన్నయ్య రూంలో... రెండ్రోజులు ప్రశాంతంగానే గడిచింది. మూడోరోజే తెలిసింది. నేను పెనం మీదనుంచి పొయ్యిలో పడ్డానని. ఎలా అనుకుంటున్నారా?

"లేవరా... అడ్డగాడిదలా ఇంకా నిద్రపోతున్నావేంటి. నిన్నిక్కడికి పంపింది దున్నపోతులా మేయడానికనుకుంటున్నావా..." అంటూ సుప్రభాతం మొదలెట్టాడు. మెల్లగా పనులు పురమాయిస్తున్నాడు. నేను నిశ్శబ్దంగా పడుంటానా ఏంటీ... 'ఈ పనులన్నీ చేయడం నా వల్ల కాదు. అయినా నామీద పెత్తనం చెలాయించాలని చూడకు. నువ్వెంతో నేనూ అంతే. నాన్నకు చెప్పమంటావా...' అంటూ నాన్ననెంబరు డయల్ చేశాను. నాన్న సమాధానం విని హతాశయుణ్నయ్యాను. ఇక చేసేదేంలేదు. ఆ రోజుల్లోనే ఇంకాస్త శ్రమిస్తే... మంచి ర్యాంకు వచ్చేదిగా... ఈ వెధవ చాకిరీ చేయడం తప్పేదిగా అనుకుంటూ కూరగాయల బుట్ట తీసుకున్నాను.

అలాంటి సిట్యువేషన్‌లోనే నిశాంత్ మా ఇంటికొచ్చాడు. నేనున్న పొజిషన్లో వాడు రావడమే పెద్ద తప్పయితే ఇక వాడితో ఫ్రీగా మాట్లాడలట... మా అన్నయ్య దృష్టిలో వాడో ఇంటలిజెంట్. నేనూ ఇంటలిజెంట్‌నే... కొంచెం నెగ్లెట్ చేశా. ఫలితం... పొద్దున్నే లేవడం, మా అన్నయ్య ఆఫీసుకెళ్లే లోపల టిఫిన్ బాక్సు రెడీ చేయడం. ఆ తర్వాత ఉద్యోగప్రయత్నాలు మొదలెట్టడం. ప్చ్... నాకూ ఓ రోజొస్తుంది. అప్పుడు నన్ను నేనూ ప్రూవ్ చేసుకుంటా... అని రాజ్ ఆవేశంగా అంటుండగా... 'కృషి ఉంటే మనుషులు రుషులవుతారు...' అంటూ రేడియోలోంచి లీలగా పాట వినిపిస్తోంది. నిజంగా ఆ రోజే కృషి చేసి ఉంటే ఈ బాధ తప్పేదిగా... సాలోచనగా అన్నాడు రాజ్... నిజమేకదా ఫ్రెండ్స్...

✪

సినిమా కబుర్లు

చందు



పాత్ర ఏదైనా సరే... ఆకళింపు చేసుకుని రక్తికట్టించడం కొంతమందికే సాధ్యమవుతుంది. రంగనాథ్ ఆ కోవలోకి వస్తారు. హీరోగా, విలన్‌గా రాణించి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్టుగా ప్రసన్నమైన నటనను ప్రదర్శిస్తున్నారు. సీరియల్స్‌లో పలు పౌరాణిక పాత్రల్లో మెప్పిస్తున్నారు. ఈనెల 17న తన షష్టిపూర్తి మహోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన కబుర్లు....

ఆ విషయంలో నేనూ, పిల్లలూ అదృష్టవంతులం

కుటుంబ జీవితానికి నిండుతనాన్ని చేకూర్చేది 'షష్టి పూర్తి'. అది తల్లిదండ్రులకు పిల్లలు చేసే సత్కారం, రుణం తీర్చుకోవడానికి చేసే ఒక ప్రయత్నం, వారి ఆశీస్సులు పొందే ఒక అదృష్టం. షష్టిపూర్తి జరగాలంటే ఇటు పిల్లలూ, అటు తల్లిదండ్రులూ అదృష్టం చేసుకుని ఉండాలి. చాలామందికి పిల్లలుంటారు. తండ్రి షష్టిపూర్తి సమయానికి వారికి ఆర్థిక స్తోమత లేకపోవచ్చు. ఆర్థిక స్తోమత ఉన్న పిల్లలకి తల్లిదండ్రులే లేకపోవచ్చు. ఆర్థిక స్తోమత, తల్లిదండ్రులు ఉన్న కొందరికి ఏ విదేశాల్లోనో పనిచేస్తున్న కారణాన ఆ అవకాశం లేకపోవచ్చు. ఈ విషయంలో నేనూ, నా పిల్లలూ అదృష్టవంతులం. ఏది ఏమైనా అందరినీ ఆ ఉత్సవానికి ఆహ్వానించలేకపోయినా ఈ సందర్భంగా చలనచిత్ర రంగంలోని వారి నుంచి, ప్రేక్షకులలోకం నుంచి ఆశీస్సుల్ని కోరుకుంటున్నాను.

మైఖేల్ జాక్సన్‌తో పోల్చుకుంటే నేనెంత అదృష్టవంతుణ్ణి

ప్రతి మనిషి భావి జీవితానికి బీజాలు పడేది బాల్యంలోనే. బాల్యావస్థలో ఇంట్లో వారి మనస్తత్వాలు, ఆశలు, ఆశయాలు, పెద్దల పూర్వ చరిత్రలు... ఇవన్నీ కలిసి తనకంటూ ఓ వ్యక్తిత్వం ఏర్పడడానికి హేతువులవుతాయి. తర్వాత్తర్వాత యవ్వనంలోకి ప్రవేశించాక ఏర్పడే స్నేహాలు, ఇతర వ్యక్తుల సన్నిహిత పరిచయాలు అటు పాజిటివ్‌గా గానీ, నెగటివ్‌గా గానీ వ్యక్తిత్వాన్ని స్థిరపరుస్తాయి.

మైఖేల్ జాక్సన్ 'నేను నా బాల్యాన్ని కోల్పోయాను' అని అంటుంటే, నేనెంత అదృష్టవంతుణ్ణి అన్పిస్తా ఉంటుంది. కోతి కొమ్మచ్చులు, గోలీలు, బొంగరాలు, గాలి పటాలు, చెరువుల్లో, కాలువల్లో, బావుల్లో ఈతలూ, చేపలు పట్టడాలు, కోడి పందాలు, కోళ్ళు, కుక్కలు, బాతులతో సరదాలు, ఇక స్కూల్లో ఫుట్‌బాల్, వాలీబాల్, బాడ్మింటన్‌లాంటి ఆటలతో నా బాల్యం ఆనందంగా గడిచింది.

ఎంత బిజీగా ఉన్నా ఇల్లు జ్ఞాపకం వస్తుంది

నాకు నలుగురు తమ్ముళ్ళు, ఒక చెల్లెలు. నేనే ప్రథముణ్ణి. తాత అమ్మమ్మల వద్ద పెరిగాను. వారు నన్ను అల్లారు ముద్దుగా పెంచారు. మా అమ్మమ్మ నాకు దేవుడి శ్లోకాలు నేర్పింది. పురాణ కథల్ని వివరించి చెబుతుండేది. క్రమశిక్షణను అలవాటు చేసింది. రాత్రి దీపాలు పెట్టే వేళకు ఇల్లు చేరాలని నియమం పెట్టేది. ఇప్పటికీ నాకు సాయంత్రం ఆరయ్యే సరికి నేనెంత బిజీ పనిలోవున్నా ఇల్లు జ్ఞాపకం వస్తుంది.

గతంలో మా తాతగారు మందసాలో శ్రీ జగన్నాథ రాజమణిరాజా గారి దివాణంలో డాక్టరుగా పని చేశారు. మా అమ్మమ్మ, తాత దివాణం సంగతులు, రాజుగారి ఉదార స్వభావ విశేషాలు, ప్రజల రాజభక్తి వంటి విషయాలన్నీ చెబుతుండేవారు. ఆ విషయాలు నాకెంతో ఆసక్తిదాయకంగా, ఉత్తేజపూరితంగా ఉండేవి.

ప్రైవేట్ ట్యూషన్ తీసుకుని ఏకంగా నాల్గవ తరగతిలో చేరాను. ట్యూషన్ మాస్టారు వేమన శతకం పూర్తిగా, సుమతీ శతకంలో అర్ధభాగం కంఠస్థం అయ్యేలా నేర్పారు. అప్పుడు నా వయస్సు ఎనిమిదేళ్ళు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు మా స్కూలు పి.ఎం. హైస్కూల్, రేణిగుంట ఓల్డ్ స్టూడెంట్ అట. మా స్కూలు మోటో 'లుక్ అప్ ఎయిమ్ హై'. మొత్తానికి ఈ పరిస్థితులూ, నా అనుభూతులన్నీ కలిసి నేను జీవితంలో పదిమందీ మెచ్చుకునే స్థాయి నందుకోవాలనే ఒక సంకల్పానికి నాంది పలికాయి.

సినిమాల్లో నటించాలన్నది అమ్మ నిర్ణయం

మా అమ్మ తరపు వారందరూ సంగీత విద్వాంసులు. మా అమ్మమ్మ ఒక వైణికురాలు. అమ్మ తబలా వాద్యంలోనూ, గాత్రంలోనూ కాస్తంత సాధన చేసింది. అమ్మకు సినిమాల్లో పాడాలని ఉండేది. తను మద్రాసులో ఉండి ప్రయత్నించే అవకాశం లేక ఆ ఆశను వదులుకుని, నన్ను సినిమాల్లో చేర్చాలని నిర్ణయం తీసుకుంది. పూర్వ పరిచయమున్న కీ॥శే॥ కన్నాంబగారు, కీ॥శే॥ తాపీచాణక్య గారి ద్వారా అందుకు ప్రయత్నాలు చేసింది కూడా.

ఒకసారి మా స్కూలు వార్షికోత్సవానికి నటుడు కీ॥శే॥ జగ్గయ్యగారు వచ్చారు. వారి ప్రసంగం నన్నుత్తేజపరిచింది. ఆ ఉత్తేజం, మా అమ్మ ప్రయత్నాలు సినిమా నటుడ్ని కావాలనే లక్ష్యాన్ని ఏర్పరచాయి.

(ఇంకా వుంది)

చిన్నారి చిత్రాలు



గుడ్ మార్నింగ్ పిల్లలూ....



టి.ప్రదీప్, 8వ తరగతి,
లిటిల్ ఏంజల్స్ పబ్లిక్ స్కూల్,
గంపలగూడెం.

ఎలావుంది నా మ్యూజిక్?



బి.గణేష్, 9వ తరగతి,
జడ్‌పిహెచ్‌ఎస్, మూసాపేట్, మహబూబ్‌నగర్.

అప్పూ...సూపర్‌గుంది!!



కె.ఎస్.మణికంఠ, 8వ తరగతి,
గవర్నమెంట్ హైస్కూల్, టెక్కలి.

హ్యాపీ బర్త్‌డే టూయూ...

అమల, 10వ తరగతి,
ఎన్‌బిజడ్‌పిహెచ్ స్కూల్, చందోలు.

పుట్టినరోజు సంగతి తర్వాత ముందు మారథన్‌లో పాల్గొనండి

సిహెచ్. యశ్వంత్ కృష్ణ,
2వ తరగతి,
బి.పి స్కూల్, సరపాక, ఖమ్మం.



ఆరు తేడాలు ఏవో!

జవాబు

1.పాప గౌను మెడ 2. పాప సాక్సు 3.పాప చేతిలో పుస్తకం కింద చక్కదగ్గర 4. పక్షి కళ్లు 5. ఎగిరే కీటకం 6. ఎలుక తోక.

బాలనేస్తాలు

యాపిల్ కావాలంటే...

నేస్తాలూ... కింది బొమ్మలో ఓ బుజ్జోడు వున్నాడు కనిపించాడా! ఆ... వాడికి యాపిల్ కావాలంట... ఒకటే గొడవ. మరి ఈ గజిబిజి దారులు దాటి యాపిల్ చేరేదెలాగో కాస్త మీరు చెప్పకూడదు!



మేం చెప్పిన రంగులద్దండే



1.బ్రౌన్ 2.ఆరంజ్ 3.ఎల్లో 4.పింక్ 5.రెడ్ 6. బ్లూ 7.గ్రీన్

నేర్చుకుందాం



ప్రాణి కోటి ప్రాథమిక లక్షణాలలో పునరుత్పత్తి ఒకటి. మొక్కలేమో విత్తనాల ద్వారా తమ జాతిని పెంచుకుంటాయి. జంతుజాలంలో పిల్లలను కనే క్షీరదాలైనా, గుడ్లు పెట్టే అండజాలైనా కనడం పెంచడం వీటికి ఎక్కడ లేని జాగ్రత్తా తీసుకుంటాయి...

హెచ్. విజయలక్ష్మి

జీవులన్నిటిలోకి పరిణతి చెందిన మానవులు సంతానం కోసం పరితపించడంలో ఆశ్చర్యం ఏముంటుంది? పిల్లలు కలిగితేనే జీవితం పరిపూర్ణమవుతుందన్న భావన మానవుల రక్తంలో జీర్ణించుకుపోయింది. (కుటుంబ వ్యవస్థల ఒడుదుడుకుల కారణంగా ఇటీవలి కాలంలో పెళ్లి, పిల్లలు వద్దనుకునే వారున్నా ఆ సంఖ్య పట్టించుకోనక్కరలేనంతస్వల్పం.) పిల్లల కోసం నోములు, వ్రతాలు చేసిన కథలే పురాణాలనిండా కనిపిస్తాయి. రామాయణంలో సాక్షాత్తూ శ్రీరాముడు కూడా పుత్ర కామేష్టి యాగం ద్వారానే పుడతాడు. కృష్ణుడు పిల్లలు లేని యశోద దగ్గర పెరుగుతాడు. ఇలా ఎన్ని కథలో! వీటిలో మహాత్మ్యాల సంగతి పక్కన పెడితే మానవ సహజమైన సంతానకాంక్ష మాత్రం నిజం.

అధిక జనాభాలో ప్రపంచంలోనే రెండవ స్థానం ఆక్రమిస్తున్న భారత దేశం వంటి చోట్ల పిల్లలు కలగక పోవడం పెద్ద సమస్యగా చాలామంది గుర్తించకపోవచ్చు. ఇంత పెద్ద దేశం గనక జనాభా కొనసాగుతున్నా విడివిడిగా చూస్తే పిల్లలు కలగని వారి సంఖ్య అధికంగానే వుంటుంది. పిల్లలు కలగని వారిని గొడ్రాలని మరొకటని పేర్లు పెట్టి హింసించే సంస్కృతి మనది. ఆ సంగతి అలా వుంచినా సహజంగానే తమ రక్తం పంచుకుని పుట్టిన బిడ్డ వల్ల బతుకు పరిపూర్ణమవుతుందనుకోవడం సహజం. ఇలాటి వారికి విజ్ఞాన శాస్త్రం అందించిన గొప్ప సదుపాయం కృత్రిమ గర్భ ధారణ. టెస్ట్ ట్యూబ్ బేబీ ప్రయోగంగా పేరు పొందిన ఈ పద్ధతి సంతానం కావాలనుకునే యువ దంపతులకు విజ్ఞాన శాస్త్రం ఇచ్చిన శాస్త్రీయ వరం. అయితే దీనిపై చాలా అపోహలున్నాయి. అపార్థాలూ వున్నాయి. అందులో కొన్ని విజ్ఞానానికి సంబంధించినవైతే మరికొన్ని సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలకు, స్త్రీ పురుష అసమానతలకు సంబంధించినవి. అసలు ఈ పద్ధతి లోతుపాతులు తెలుసుకుంటే ఇలాటి పొరపాటు భావాలు మటుమాయమవుతాయి.

ఐవిఎఫ్ అంటే ?

సంతానం కోసం పరితపించే భార్యాభర్తలకు వెలుగురేఖ ఐవిఎఫ్ (ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్)-కృత్రిమ గర్భధారణ ప్రక్రియ. టెస్ట్‌ట్యూబ్ సహాయంతో బిడ్డకు జన్మనిచ్చే ఈ ప్రక్రియను వైద్య పరిభాషలో ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ అంటారు. ఇన్‌విట్రో అంటే 'శరీరానికి వెలుపల" ఈ ప్రక్రియలో స్త్రీ అండాన్ని పురుషుడి వీర్యంతో ఆమె గర్భంలో కాకుండా బయట ప్రయోగశాలల్లోని ఒక డిష్‌లో సంయోగం చెందిస్తారు. అది ఫలదీకరణం చెంది పిండంగా మారితే దాన్ని తిరిగి స్త్రీ గర్భాశయంలో ప్రవేశపెడతారు. అక్కడ అది గర్భాశయపు గోడలకు అతుక్కుని క్రమేపి "సహజ సిద్ధమైన" పిండంలాగా ఎదగడం ప్రారంభిస్తుంది.

ఎవరికి ప్రయోజనకరం?

తొలినాళ్లలో కొన్ని కేసుల్లోనే ఈ కృత్రిమ గర్భధారణ ప్రక్రియను ఉపయోగించేవాళ్లు. స్త్రీలలో అండాశయాల నుంచి అండాన్ని గర్భాశయానికి తీసుకువెళ్లే నాళాలను "ఫలోపియన్ ట్యూబ్స్" అంటారు. ఈ నాళాలు మూసుకుపోయినా, సంతానం కోసం ఐవిఎఫ్ ఉపయోగపడింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ కింది సమస్యలున్నపుడూ చేస్తున్నారు.

1. పురుషుడిలో శుక్రకణాల సంఖ్య తక్కువ ఉన్నప్పుడు, 2. రోగనిరోధక శక్తికి సంబంధించిన సమస్యలు తలెత్తినపుడు, 3. ఒక్కోసారి ఎన్ని పరీక్షలు చేసినా సంతానలేమికి కారణం తెలియదు. అటువంటి సందర్భాల్లో..., 4. చికిత్సలు విఫలమైనపుడు

ఐవిఎఫ్‌కు ముందు

సంతానం కలగకపోవడానికి కారణాలన్నింటికి ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (టెస్ట్‌ట్యూబ్ పద్ధతి) ఒక్కటే మార్గం కాదు. చాలావరకు మందులు, ఇంజెక్షన్‌లతో సరిపోతుంది. అండం విడుదల లాంటి చర్యల్ని మందులతో ప్రభావితం చేయవచ్చు. ట్యూబ్స్‌లో అవరోధాలుంటే సర్జరీతో సరిచేయవచ్చు. గర్భసంచిలో ఫైబ్రాయిడ్స్ పెద్దగా ఉంటే శస్త్రచికిత్స చేస్తారు. సెప్టమ్ ఉన్నా కట్ చేస్తారు. అలాగే స్పెర్మ్ కౌంట్ తక్కువ ఉన్నా, కదలిక లేకున్నా మందులు వాడటం ద్వారా మెరుగుపరచవచ్చు. సర్జరీతో, మందులతో కానపుడు మాత్రమే ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ పద్ధతిని అనుసరిస్తారు. యాంటిబాడీస్ ఉన్నవారికి, మ్యూకస్ సమస్య ఉన్నవారికి ఇంట్రియూటరైన్ ఇన్‌సెమినేషన్ చేస్తారు. (వీర్యకణాలను నేరుగా గర్భాశయం లోపల ప్రవేశ పెట్టడాన్ని ఐయుఐ అంటారు) ఈ చికిత్సను జిల్లా స్థాయి ఆసుపత్రుల్లోనూ చేస్తున్నారు. తగిన జాగ్రత్త వహించి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించుకోవాలి.

ఐవిఎఫ్‌లోని దశలు

తొలిదశ : సాధారణంగా ప్రతి స్త్రీలోనూ నెలకు ఒక అండం పరిపూర్ణంగా తయారై బయటకు విడుదల అవుతుంది. ఈ ప్రక్రియలో సంతానసాఫల్య రేటు పెంచేందుకు

సృష్టికి ప్రతి సృష్టి
టెస్ట్ ట్యూబ్ బేబి



దంపతులకు అవగాహన ముఖ్యం

ఐవిఎఫ్ పద్ధతికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం లేదు. అయితే టెస్ట్‌ట్యూబ్ బేబి గురించి దంపతులకు అవగాహన ఉండాలి. సక్సెస్ రేటు ఎంత ఉంటుందనేది తెలుసుకోవాలి. టెస్ట్‌ట్యూబ్ బేబి కావాలనుకునే దంపతులు హైదరాబాద్‌లో ఉండాల్సి వస్తుంది. కొన్ని సార్లు డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది. పదిహేను రోజులు విశ్రాంతి తీసుకోవాలి. ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటే తప్పకుండా గర్భం వస్తుందన్నది కేవలం ఓ అపోహ. ఎలా చేసినా విజయావకాశాలు 30 నుంచి 40 శాతం మాత్రమే. కృత్రిమంగా పిండాన్ని తయారు చేసే వరకే మన చేతిలో ఉంది. గర్భసంచిలో పిండాన్ని పెట్టాక అది స్వీకరించొచ్చు, స్వీకరించక పోవచ్చు. గర్భసంచిలోకి వెళ్లాక పిండం నుంచి కొన్ని ఎంజైములు తయారవుతాయి. ఇవన్నీ సరిగా జరిగితేనే గర్భం నిలిచే అవకాశాలు ఉంటాయి. ఫలితమూ ఉంటుంది. ఈ క్రమంలో ఏ చిన్న మార్పు జరిగినా గర్భం నిలవకపోవచ్చు. ఇది తెలుసుకోవడానికి ప్రత్యేక పద్ధతి లేదు. తరువాత ఇంకో సైకిల్ ప్రయత్నించాలి. ఈ ప్రక్రియలో హార్మోన్లు ఇవ్వడం వల్ల కొన్ని దుష్పరిణామాలున్నాయి. టెస్ట్‌ట్యూబ్ బేబి ఖర్చు ఎక్కువ. వాడే మందులు, పద్ధతులను బట్టి ఖర్చు ఉంటుంది. ఐవిఎఫ్‌కు 30 నుంచి యాభై వేల వరకు అవుతుంది. కొన్ని సార్లు తేడాలు వస్తే ఖర్చు ఎక్కువ. మందులకు 25 నుంచి 30 వేలు. మొత్తంగా ఒక సైకిల్‌కు 40 నుంచి 90 వేల వరకు అవుతుంది. ఐవిఎఫ్ చేయాలంటే దీనికి అవసరమయ్యే పరికరాలు చాలా ఖరీదు. వీటిని ఆపరేట్ చేయడానికి ప్రత్యేక శిక్షణ కావాలి. ఈ కారణాల వల్ల మన దేశంలో ఆలస్యంగా ఈ పద్ధతి అమలులోకి వచ్చింది. రాను రాను టెస్ట్‌ట్యూబ్ బేబికి అయ్యే ఖర్చు పెరగవచ్చు. ఎందుకంటే ఇప్పుడు ఐవిఎఫ్ కంటే మందులకు ఎక్కువ ఖర్చు అవుతోంది. 1978 నుంచి చాలా మార్పులు వచ్చాయి. మొదట్లో ఫెలోపియన్ ట్యూబులు బ్లాక్ అయినప్పుడు మాత్రమే ఈ పద్ధతికి వెళ్లే వాళ్లు. మందుల వాడే వాళ్లు కాదు. ఇప్పుడు అండాలు పెరగడానికి ఇంజక్షన్లు వచ్చాయి. ఇంతకు ముందు ఇవి నియంత్రణలో ఉండేవి కాదు. సాధారణంగా అండాలు విడుదలై వెళ్లిపోతాయి. ఇవి అండాశయంలో ఉన్నప్పుడు మాత్రమే తీయడానికి వీలవుతుంది. పిట్యూటరీని నియంత్రించే హార్మోను ఇస్తున్నారు. దీంతో సైకిల్ కంట్రోల్‌లో ఉంటుంది. ఫలితంగా అండాలు వృథా కాకుండా చూడవచ్చు. ఇంతకు ముందు అండాలన్నీ చాలా అండాలు ఫలదీ కరణ చెందేవి కావు. అన్ని పిండాలుగా మారేవి కావు. టెక్నాలజీ పెరగడం వల్ల ఎక్కువ అండాలు ఉపయోగించే అవకాశం ఏర్పడింది. మొదట్లో ఒకటే పిండాన్ని ఉపయోగించే వాళ్లు. ఇప్పుడు మూడు వరకు పిండాలను తయారు చేయవచ్చు. ఫలితంగా సక్సెస్ రేటు పెరుగుతోంది. ఇక్సీ పద్ధతి ద్వారా ఇంకా ఎక్కువ అవుతోంది. 1995 నుంచి ఇప్పటి వరకు మా ఇన్‌స్టిట్యూట్‌లో దాదాపు 5000 టెస్ట్‌ట్యూబ్ బేబి జననాలు సంభవించాయి. ఇటీవలి కాలంలో వృత్తి, సెటిల్‌మెంట్ గురించిన ఆలోచనలు పెరిగాయి. ఇవి ఆలోచిస్తుంటే ఒక్కోసారి వయసు దాటిపోతుంది. ఇందులో మహిళల వయసు ముఖ్యం. వయసు పెరిగే కొద్దీ అండాల విడుదల, నిల్వ, నాణ్యత తగ్గిపోతాయి. 35 ఏళ్ల వయసు నుంచి కొంత తేడా ఉంటుంది. 39 నుంచి విజయావకాశాలు యాభై శాతానికి పడిపోతాయి. అండాలు తగ్గుతాయి, నాణ్యతా తగ్గుతుంది. పెళ్లైన రెండు మూడేళ్లలో పిల్లలు కలగడానికి ఉండే అవకాశం వయసు పెరుగుతున్న కొద్దీ సంతానం కలిగే అవకాశాలు తగ్గుతుంటాయి. రెండేళ్ల నుంచి ఎటువంటి నిరోధక పద్ధతులు పాటించకుండా ప్రయత్నించినా గర్భం రాకుంటే, వయసు ఎక్కువ అంటే 35 దాటిన వాళ్లు డాక్టర్‌ను సంప్రదించవచ్చు.



డాక్టర్ కాట్రగడ్డ అనురాధ
(రాష్ట్రంలో మొట్ట మొదటి టెస్టుట్యూబ్ బేబీ సృష్టికర్త)
ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్,
అను టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్, హైదరాబాద్

ఒకేసారి చాలా అండాలు తయారయ్యేలా మందులు ఇస్తారు. వీటి ప్రభావంతో అండాశయాలు ఉత్తేజితమై వాటి నుంచి అండాలు అధిక సంఖ్యలో విడుదలవుతాయి.

అండాల సేకరణ

అండాలు పూర్తిగా తయారైన తర్వాత స్త్రీకి కొద్దిగా మత్తు ఇచ్చి (లోకల్ లేదా జనరల్ అనెస్తేషియా) అల్ట్రాసౌండ్ సాయంతో చూస్తూ వాటిని యోని ద్వారా వెలుపలికి తీస్తారు.

ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్

పురుషుడి నుంచి స్వీకరించిన శుక్రకణాలను ఎంబ్రియోలజిస్టు నిర్దేశిత సమయంలో ప్రయోగశాలలో అండాలతో సంయోగం గావిస్తారు. ఇది ఐవిఫ్‌లో కీలకదశ. ఒకవేళ అండాల నాణ్యత సరిగా లేకపోయినా, వీర్యకణాలలో చలనం (మొటిలిటి) తక్కువగా ఉన్నా ఒకే ఒక శుక్రకణాన్ని సూదివంటి పరికరంలోకి ఎక్కించి, దాన్ని నేరుగా అండంలోకి ప్రవేశపెడతారు. ఈ ప్రక్రియను ఇంట్రా సైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ (ఇక్సి) అంటారు. ఫలదీకరణం చెందిన అండం ప్రయోగశాలలో మూడు నుంచి అయిదు రోజుల్లో పరిపూర్ణంగా ఎదుగుతుంది.

పిండం బదిలీ

ఫలదీకరణ చెంది నాణ్యత బాగున్న రెండు, మూడు పిండాలను తీసుకుని ప్రత్యేక క్యాథటర్ సహాయంతో గర్భసంచిలోకి ప్రవేశ పెడతారు. రెండు వారాల తర్వాత గర్భధారణ పరీక్ష చేస్తారు. ఈ పరీక్ష తర్వాత మరో రెండు వారాలకు అల్ట్రాసౌండ్ పరీక్ష చేస్తే పిండం గుండె కొట్టుకోవడం కనిపిస్తుంది.

పిండం శీతలీకరణ

మూడుకన్నా ఎక్కువ పిండాలు అభివృద్ధి చెందితే మిగిలిన వాటిని శీతలీకరించి ప్రయోగశాలలోనే భద్రపరుస్తారు. మొదటి ప్రయత్నంలో గర్భం రాకపోయినా లేక ఆమెకు గర్భం వచ్చి మరో బిడ్డకోసం ప్రయత్నం చాలని కోరుకున్నా తర్వాత ఈ పిండాలను ఉపయోగిస్తారు.

కొన్ని సమస్యలు: ఒకవేళ ఐవిఎఫ్ ప్రక్రియ విఫలమైతే నిరాశకు గురవుతారు. ఇది ప్రకృతి

అండంతో శుక్రకణం ఫలదీకరణ

పిండాలను శీతలీకరించే పరికరం



డాక్టర్ ఎం ప్రసాద్

ఎంబ్రియాలజిస్ట్

అను టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్, హైదరాబాద్

ఎంబ్రియాలజిస్ట్‌దే కీలకపాత్ర

టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్లలో గైనకాలజిస్ట్‌తో సమానంగా ఎంబ్రియాలజిస్ట్ కీలకపాత్ర వహిస్తారు. గతంలో ఒక మిల్లీలీటర్ వీర్యంలో రెండు నుంచి నాలుగు మిలియన్ కణాలు ఉంటేనే ఐవిఎఫ్ సక్సెస్ అయ్యేది. ప్రస్తుతం అంతకన్నా తక్కువ స్పెర్మ్ కౌంట్ ఉన్నా టెస్ట్‌ట్యూబ్ విధానం విజయవంతం అవుతుంది. ముఖ్యంగా ఇక్సీ అందుబాటులోకి రావడంతో అతి తక్కువ కణాలున్నా టెస్ట్‌ట్యూబ్ బేబీ విధానం సాధ్యపడుతుంది. పురుషుల్లో ఆ మాత్రం వీర్యకణాలు లేని వారిలో సైతం టెస్టిక్యులార్ బయాప్సీతో కొన్ని వీర్యకణాలను సేకరించి ఇక్సీ విధానం ద్వారా సంతానాన్ని పొందవచ్చు. పురుషుల్లో అతి తక్కువ వీర్యకణాలున్నపుడు ఇక్సీ విధానాన్ని అనుసరించవచ్చు. పురుషుల వృషణాల్లో సమస్యల వల్ల వీర్యకణాలు అసలు బయటకు రానపుడు 'టెస్టికిల్ బయాప్సీ' పద్ధతితో ఫలితాలు సాధించవచ్చు. ఈ విధానంలో ఐవిఎఫ్ విధానం మాదిరిగానే సంతానం కావాలనుకున్న దంపతుల్లో స్త్రీ నుంచి అండాలను, పురుషుల నుంచి వీర్యకణాలను సేకరిస్తారు. మైక్రోమ్యానిపులేటర్ అనే ఆధునిక పరికరంపై ఎంబ్రియాలజిస్ట్ స్త్రీ అండంలోకి పురుష వీర్య కణాన్ని ఇంజక్షన్ చేసి కృత్రిమంగా ప్రవేశపెడతారు. ఇలా ఏర్పడిన పిండాన్ని ప్రత్యేక పరికరాల సాయంతో లేబరేటరీలో బహుకణ దశ వరకు పెంచుతారు. ఆ పిండాన్ని ఐవిఎఫ్ మాదిరిగానే సంబంధిత స్త్రీ గర్భాశయంలో ప్రవేశపెడతారు. ఐవిఎఫ్ కంటే "ఇక్సీ" పద్ధతి మంచి ఫలితాలు ఇస్తుంది. ఐవిఎఫ్‌లో సగటున 25 శాతం కేసులు విజయవంతం కాగా, 'ఇక్సీ'లో 35 శాతం నుంచి 45 శాతం వరకు కేసులు విజయవంతం అవుతాయి.

సంతాన సాఫల్య చికిత్సకు ఉన్న పెద్ద అవరోధం.

ఒకటికి మించి పిండాలు పెరగడం (మల్టిపుల్ ప్రెగ్నెన్సీ) ఈ చికిత్సతో ముడిపడి ఉన్న మరో పరిణామం. 20 శాతం కేసుల్లో ఇలా జరగవచ్చు.

అండాల విడుదల కోసం ఇచ్చే మందుల వల్ల అండాశయాలు ఎక్కువగా ఉత్తేజితమై అతిగా స్పందించే అవకాశం (ఒవేరియన్ హైపర్‌స్టిమ్యులేషన్) ఉంది. దీనివల్ల పొత్తికడుపులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు ఆ స్త్రీ జబ్బుపడి, ఆసుపత్రిలో చేర్చాల్సిన పరిస్థితీ రావచ్చు.

సఫలమయ్యే అవకాశాలు

గతంలో ఐవిఎఫ్ ప్రక్రియ సక్సెస్‌రేటు 20 శాతానికి పైగా ఉండేది. ఇటీవలి కాలంలో అది 28 నుంచి 30 శాతం వరకు పెరిగింది. ఇక్సీ పద్ధతిలో 40 నుంచి 45 శాతం. గర్భధారణ అవకాశం సజావుగా ఉన్న దంపతుల్లోకూడా ప్రతి రుతుక్రమంలోనూ గర్భం ధరించే అవకాశం ఒక శాతం మాత్రమే. అంటే నాలుగు జంటల్లో ఒక జంటకు మాత్రమే. ప్రతినెలా గర్భధారణ అవకాశం ఉంటుంది. దీన్ని బట్టి చూస్తే సహజ గర్భధారణ రేటు ఎంత ఉందో కృత్రిమ గర్భాధారణ రేటు కూడా అంతే ఉందని, కొన్నిసార్లు ఎక్కువగానూ ఉందని గుర్తించ వచ్చు. మూడు, నాలుగు రుతుచక్రాలు ముగిసేసరికి ఐవిఎఫ్, ఇక్సీల్లో సగటు గర్భధారణ రేటు 70 నుంచి 80 శాతం వరకు ఉంటుంది.

అపోహలు

❋ ఐవిఎఫ్ ప్రక్రియ చాలా ఉపయోగకరమైంది. ఈ ప్రక్రియలో చాలా కొద్ది శుక్రకణాలతోనే ఫలదీకరణ జరిపించవచ్చు. కొన్నిసార్లైతే శుక్రకణాలను నేరుగా వృషణాల నుంచి సేకరించి కూడా ఇక్సీ ద్వారా ఫలదీకరణ చెందించవచ్చు. అంతేకాని వీర్యాన్ని వేరెవరో దాతల నుంచి సేకరిస్తారనే అభిప్రాయం ప్రబలంగా ఉంది. ఇది వాస్తవం కాదు.

❋ ఈ పద్ధతిలో పిండం, శిశువు టెస్ట్‌ట్యూబ్‌లోనే పెరుగుతుందన్న ప్రచారముంది. ఇది అవాస్తవం. వాస్తవానికి అండాలను పెట్రిడిష్‌లో సంయోగపరుస్తారు. తర్వాత ప్రయోగశాలలో మూడు నుంచి ఐదు రోజులపాటు ఉంచుతారు.

❋ ఐవిఎఫ్ నూటికి నూరు శాతం సత్ఫలితాన్నిస్తుందని, సంతానం కోసం మొదటి ప్రయత్నంలోనే ఈ చికిత్స చేయించుకోవాలని ప్రయత్నించేవారు చాలా మంది ఉన్నారు. నిజానికి ఈ ప్రక్రియ సక్సెస్ రేటు చాలా తక్కువ. కాబట్టి ఇతరత్రా ప్రయత్నాలన్నీ విఫలమైనపుడే దీనికి వెళ్లాలి.

❋ ఐవిఎఫ్ పద్ధతిలో పుట్టిన పిల్లలు 'అసాధారణంగా' ఉంటారన్నది మరో నమ్మకం. ఇది అపోహ. ఎందుకంటే సాధారణంగా పుట్టిన బిడ్డకు, ఈ టెస్ట్‌ట్యూబ్ పద్ధతిలో జన్మించిన బిడ్డకు ఎటువంటి తేడాలూ లేవని వెల్లడైంది.

బోర్డు చూసి కాదు

పిల్లలులేని వాళ్లను ఆకర్షించే బోర్డులు చాలా చోట్ల కన్పిస్తుంటాయి. చికిత్స మొదలెట్టే ముందే చికిత్స చేయబోయేవారి అర్హతల గురించి తెలుసుకొని ఉండాలి. ఆస్పత్రిలో కావలసిన సౌకర్యాలు అన్నీ ఉన్నాయో లేదో తెలుసుకోవాలి. డాక్టర్‌తో వివరంగా మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకోవాలి. అన్ని విషయాల్లో సంతృప్తి కలిగినపుడే ముందుకెళ్లాలి.

ఐవిఎఫ్ క్లినిక్‌లో ఉండాల్సిన పరికరాలు

లామినోఫ్లో, కార్బన్‌డై ఆక్సైడ్ ఇంక్యుబేటర్, స్టీరియోజూమ్ మైక్రోస్కోప్, వాటర్ ప్యూరిఫికేషన్ సిస్టమ్, ఎంబ్రియోఫ్రీజర్. ఈ సౌకర్యాలన్నీ ఉంటేనే పూర్తిస్థాయి సేవలను అందించే వీలు ఉంటుంది. పరిశుభ్రమైన నీరు, నిరంతరాయంగా కరెంటుసరఫరా ప్రయోగశాలకు తప్పనిసరిగా ఉండాలి. ప్రయోగశాలకు అవసరమైన సామాగ్రి అంతా చాలా ఖరీదైనది కావడంతో కొన్నిటితో మాత్రమే పని జరపాలని చూసేవారు ఉంటారు. అందుకని సౌకర్యాలు చూడడం ముఖ్యం.

ఖర్చు సంగతో...

పూర్తిగా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఆధునిక సాంకేతిక పరికరాలు, మందులు, డిస్పోజల్స్ కారణంగా ఐవిఎఫ్ పద్ధతి ఖర్చుతో కూడుకున్నది. ఖర్చు బాగా తగ్గించడం కోసం ఇటీవల "నేచురల్ సైకిల్" పద్ధతిని అందిస్తున్నారు. ఈ పద్ధతిలో ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానం మనదేశంలో అభివృద్ధిచెంది,



లామినార్ ఫ్లో

ఇక్సీ పద్ధతిలో శుక్రకణాల సేకరణ

వంధ్యత్వానికి కారణాలు

మహిళల్లో వంధ్యత్వ ముప్పును పెంచే కారణాలు చాలా ఉంటాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి.

ఇన్‌ఫెక్షన్లు : ప్రధాన కారణాలు రెండు. 1. పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్, 2. సుఖవ్యాధులు గనేరియా, క్లమిడియా అనే సూక్ష్మ క్రిములే వీటికి మూలం. మొదట్లో స్వల్ప లక్షణాలే కనబడతాయి. చికిత్స తీసుకోకపోతే అంతర్ జనన మార్గానికి ఇన్‌ఫెక్షన్ సోకుతుంది. దీన్నే పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్ అంటారు. దీనివల్ల గర్భం నిలబడకపోవటం, ఫలోపియన్ ట్యూబులు మూసుకుపోవటం, వంధ్యత్వం, పిండం ఉండాల్సిన చోట కాకుండా వేరే చోట పెరుగుతుండటం (ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ) వంటి ఇబ్బందులు తలెత్తుతాయి.

ఫలోపియన్ ట్యూబు సమస్యలు: 20 శాతం వంధ్యత్వం కేసులకు ఇవే మూలం. పొత్తికడుపులో నొప్పి, యోని గుండా అసాధారణ స్రావం, రక్తస్రావం, జ్వరం వంటి లక్షణాలు కనబడినపుడు వెంటనే డాక్టరును సంప్రదించాలి.

ఎండోమెట్రియాసిస్ : గర్భసంచి లోపలి వైపున ఉండే మెత్తటి మృదువైన పొర. గర్భసంచిలో కాకుండా బయట అండాశయాల దగ్గరో, ఫలోపియన్ ట్యూబుల మీదో మూత్రాశయం దగ్గరో, పేగుల దగ్గరో పెరుగుతుంటే దాన్ని 'ఎండోమెట్రియాసిస్' అంటారు. నెలసరి వచ్చినపుడు విపరీతమైన బాధ దీని లక్షణం. కాలం గడిచిన కొద్దీ అది ఇంకా పెరుగుతుంటుంది. రక్తస్రావం అధికం కావచ్చు. కలయిక బాధాకరంగా ఉండొచ్చు. విరేచనాలు, పేగుల్లో నొప్పి ఉండచ్చు. ముందుగా గుర్తిస్తే దీన్ని నియంత్రించి, వంధ్యత్వం రాకుండా చూసు కోవచ్చు.

కొవ్వు : శరీరంలో కొవ్వు చాలా ఎక్కువగా ఉన్నా లేదా చాలా తక్కువగా ఉన్నా కూడా అండాల విడుదల సరిగా ఉండదు. పరిస్థితి వంధ్యత్వానికి దారి తీస్తుంది.

దీర్ఘకాలిక రుగ్మతలు : మధుమేహం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు అండాశయాల పనితీరుపై ప్రభావం చూపవచ్చు. స్టెరాయిడ్స్ వంటివి ఎక్కువ డోసుల్లో తీసుకున్నా అండాల విడుదలపై ప్రభావం పడుతుంది. ఈ సమస్యల గురించి ముందుగానే డాక్టరుతో చర్చించి, తగు చికిత్స తీసుకుంటే గర్భధారణ తేలికవుతుంది.

పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్ : నెలసరి సరిగా రాకపోవడం, ముఖం మీద వెంట్రుకలు పెరుగుతుండటం, బరువు పెరగటం, మొటిమలు దీని లక్షణాలు. దీనికి చికిత్స సాధ్యమే.

హార్మోన్లు : హార్మోన్ల అసమతౌల్యం కారణంగా రుతుస్రావం 6,7 రోజులు అలాగే ఉండిపోవటం, నెలకీ, నెలకీ మధ్య 24 రోజులు కూడా ఎడం లేకపోవటం, క్రమం ప్రకారం రాకపోవటం, రక్తస్రావం ఎక్కువ కావటం వంటివి వంధ్యత్వానికి దారి తీస్తాయి.

గర్భస్రావాలు : ఎక్కువసార్లు గర్భం నిలబడకపోవటం లేదా రెండు మూడు సార్లు గర్భస్రావం జరగటం కూడా వంధ్యత్వానికి కారణం కావచ్చు.

వయసు : ఇరవై నుంచి ముప్పై ఏళ్ల వయసులో ఉన్నప్పటి కంటే మహిళల్లో 30 ఏళ్లలో సంతానం కలిగే అవకాశాలు 30 శాతం తగ్గుతాయి.

ఈ శతాబ్దకాలంలో పురుషుల్లో సంతాన సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడానికి పర్యావరణ కారణాలే ప్రధానమైనవని పరిశోధకులు భావిస్తున్నారు. పురుగు మందుల వాడకం, మన జీవితంలో రసాయనాల పాత్ర పెరగటం, మాదక ద్రవ్యాలు, వాతావరణ కాలుష్యం, రేడియేషన్ వంటివన్నీ సంతాన సామర్థ్యాన్ని తగ్గిస్తున్నాయని విశ్వసిస్తున్నారు.

లెడ్ కాడ్మియం, పాదరసం, వినైల్ క్లోరైడ్ వంటి విష ప్రభావం గల పదార్థాలతో పని చెయ్యటం, రేడియో ధార్మికత, ఎక్స్‌రేల వంటి వాటికి గురికావటం వంధ్యత్వాన్ని పెంచవచ్చు. సిగరెట్లు తాగటం, మద్యం, మాదకద్రవ్యాలకు బానిసకావడం, స్టీమ్ రూమ్స్, హాట్ బాత్స్ వంటి వాటిలో జననాంగాలు ఎక్కువ వేడి తాకిడికి గురవ్వటం, అధిక రక్తపోటుకు వాడే కొన్ని మందులు, అల్సర్లు, సోరియాసిస్, హెర్నియా ఆపరేషన్లు, వృషణాలు కిందకు దిగకపోవటం, యుక్తవయస్సు వచ్చిన తర్వాత జననాంగాలకు ఇన్‌ఫెక్షన్లు రావటం. కొన్ని సుఖవ్యాధుల వల్ల వీర్యవాహికలు వాచి ఇన్‌ఫ్లమేషన్‌కు గురికావచ్చు. దానివల్ల కూడా వంధ్యత్వం సంభవిస్తుంది.

సర్వీసెస్ (బ్రిటన్) సహకారంతో డాక్టర్ కాత్రగడ్డ అనూరాధ, డాక్టర్ ఎం. ప్రసాద్ ఐవిఎఫ్ ప్రక్రియను విజయవంతం చేశారు.

ఇప్పటికి వరకూ చూసిన దాన్ని బట్టి ఈ పద్ధతి ఎంత శాస్త్రీయమైనదో అర్థమై వుంటుంది. ఈ వివరాలను ఒకటికి రెండు సార్లు పరిశీలించి సరైన చోట సరైన నిపుణులతో సవ్యంగా వైద్య ప్రక్రియ చేస్తే సంతానం గురించిన స్వప్నాలు సాకారమవుతాయి. జీవితంలో కొత్త సంతోషం వెల్లివిరుస్తుంది.

మందులు ఇక్కడే తయారైతే ఖర్చు మరింత తగ్గే అవకాశముంది.

ఫస్ట్ బేబీ

ఇంగ్లాండ్‌లోని ఓల్డ్‌హ్యామ్ అండ్ డిస్ట్రిక్ట్ జనరల్ హాస్పిటల్‌లో 25 జులై 1978న ప్రపంచంలోనే మొట్టమొదటి టెస్ట్‌ట్యూబ్‌బేబీ ప్రాణం పోసుకుంది. లెస్లీ, జాన్ బ్రౌన్ దంపతు లకు పుట్టిన ఆ పాప పేరు లూయిస్‌బ్రౌన్. తొలి ఐవిఎఫ్ ప్రక్రియను డాక్టర్ పాట్రిక్ స్టెప్టో, శాస్త్రవేత్త రాబర్ట్ ఎడ్వర్డ్స్ సంయుక్తంగా, విజయవంతంగా నిర్వహించారు. దీన్ని కవర్ చేయడానికి 2000 మంది జర్నలిస్టులు మూడు వారాల ముందు నుంచే ఆసుపత్రి వద్ద పడి గాపులు కాశారు. మనదేశంలో 1988లో న్యూఢిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో మొదటి టెస్ట్‌ట్యూబ్ బేబి పుట్టగా మన రాష్ట్రంలోని అను టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్‌లో 1995 జూన్ 24న మొదటి టెస్ట్ ట్యూబ్ బేబి జన్మించింది. మిడ్‌లాండ్ ఫర్టిలిటీ



కథ

గెలుపు

హిమ

తొమ్మిదిన్నరవుతోంది. ఇంకా బస్సు రాలేదు. అసలీ బస్సులెప్పుడొస్తాయో ఏంటో... ఈ రోజు లేటయితే... హమ్మో... అసలే కొత్త ఉద్యోగం. ఆలస్యమైతే... బాస్ ఊరుకోడు. అనుకుంటూనే "ఆటో" అంటూ కేకవేసింది సారిక.

ఆటోవాలా మీటరాన్ చేశాడో లేదో... కీచుమంటూ బస్టాపులో ఆగుతున్న సిటీ బస్సును చూసిందామె. "ఛ్...ఈ బస్సు ఇంకాస్త ముందొచ్చి చావొచ్చుగా... డామిట్..." కసిగా తిట్టుకుంది సారిక.

ఆఫీసు గుమ్మంలోకడుగుపెడుతూ రిస్ట్‌వాచ్ వైపు చూసుకుంది. పదిగంటలకు సరిగ్గా రెండు నిముషాలు తక్కువుంది. టైంనోట్ చేసి లోపలికొచ్చింది. సీట్లో కూర్చుంటూ కంప్యూటర్ ఆన్ చేసింది. ఫైల్స్ ముందేసుకుంది.

"హలో..."అతి దగ్గరగా వినిపిస్తున్న ఆ పలకరింపుకు ఉలిక్కిపడింది సారిక.

"ఓహ్... మీరా... హాయ్..." అంది పలకరింపుగా నవ్వుతూ. అనవసరంగా భయపడ్డాను అనుకుంది మనసులో.

"ఇవాళ త్వరగా వచ్చినట్లున్నారు" అన్నాడు సందీప్.

ఇడియట్... వీడికెందుకు అని మనసులో అనుకుంటూ..."టెన్ ఓ క్లాక్... అది మన మన ఆఫీస్ టైమే అనుకుంటాను".

"ఐయామ్ సందీప్... ఇంతకు ముందు ఈ కంపెనీకి కార్పొరేట్ కమ్యూనికేషన్స్ జిఎంని నేనే" అని పరిచయం చేసుకున్నాడు. ఆ పోస్టు నుంచి అతన్ని తప్పించినందుకు అతనికొకింత బాధగానూ, సారికపై అసూయగానూ ఉంది.

"నైస్‌టు మీట్ యు. దిస్ ఈజ్...."

ఆమె మాటలు పూర్తికాకముందే "సారిక" అన్నాడతను.

"మీకేదైనా ప్రాబ్లెం వస్తే నా హెల్ప్ తీసుకోండి. ఎంతైనా నేను మీ సీనియర్‌ను కదా. బైది బై మీకో విషయం చెప్పనా... మన డైరెక్టరుగారికి నవ్వుతూ ఉండే వాళ్లంటే మహా మంట. దయచేసి అతని ముందెప్పుడూ చిరునవ్వు కూడా నవ్వకండి"

"ఆ... అలాగే..." అంటూ అతను వెళుతున్న దిశగానే చూస్తుండిపోయింది సారిక.

✻✻✻

"డామిట్... ఇది మన కంపెనీ ఇమేజ్‌కు సంబంధించిన విషయం. దీన్నిలా డిజైన్ చేయిస్తావా. వాట్ ఎ హెల్ విద్ యు. ఫ్రెష్‌గా కోర్సు పూర్తిచేసిన వాళ్లతో ఇదే ప్రాబ్లెం. వెళ్లు... వెళ్లి సరిగ్గా డిజైన్ చేసుకురా... క్విక్..." కాబిన్ పైకప్పు ఎగిరిపోతుందా అనేంత గట్టిగా అరుస్తున్నాడు బాస్.

కళ్లలో నీళ్లు తిరుగుగుండగా బయటికొచ్చింది సారిక.

ఆశ్చర్యంతో ఆమె కళ్లు పెద్దవయ్యాయి. సందీప్... తన సీట్లో కూర్చున్నాడు. ఆమె ఆశ్చర్యంనుంచి తేరుకునే లోపే... "వెల్... సారికా ఐనో ఎవ్రీథింగ్... మొదటిసారి ఇలాంటివన్నీ మామూలే... టేకిట్ ఈజీ యార్... నేను నీకు హెల్ప్ చేస్తాను. డోంట్ వర్రీ..."

అలా మొదలైన పరిచయం... స్నేహంగా మారింది. సందీప్ ప్రతివిషయంలోనూ సారికకు సలహాలిచ్చేవాడు. ఆఫీసులో ఎవ్వరితోనూ సారిక మాట్లాడేది కాదు ఒక్క సందీప్‌తో తప్ప. వారిరువురూ కలిసే లంచ్ చేయసాగారు.

✻✻✻

ఓ రోజు....

"హాయ్... "

ఈ గొంతు సందీప్‌ది కాదే... ఎవరై ఉంటారబ్బా అని అనుకుంటూ వెనక్కి తిరిగింది సారిక.



"ఏంటీ... ఒక్కరే కూర్చున్నారు కాంటీన్‌లో..." నవ్వుతూ పలకరించాడు సాగర్. అకౌంట్స్ మేనేజర్.

"ఏంలేదు సాగర్ గారూ... కాస్త తలనొప్పిగా ఉంటే ఇలా వచ్చాను"

"మీరు బాగా వర్కు చేస్తున్నారని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అనుకుంటున్నారు తెలుసా. ఎనీ వె కంగ్రాట్యులేషన్స్..."

"నాదేముంది. సందీప్ సహాయంతోనే..."

"అలా అనకండి సారికగారూ" మధ్యలోనే అడ్డుకున్నాడు సాగర్.

ప్రశ్నార్థకంగా చూసింది సారిక.

వారిద్దరి మధ్యా కొద్దిసేపు మౌనం రాజ్యమేలింది.

"సారికగారూ మిమ్మల్ని ఒక మాట అడగొచ్చా" మౌనాన్ని ఛేదిస్తూ అడిగాడు సాగర్.

"మీరనుకుంటున్నట్లుగా సందీప్ స్నేహశీలి కాదు. అతని గురించి మీకస్సలేం తెలీదు. మీరింత తొందరపాటుగా ఎందుకాలోచిస్తున్నారో అర్థంకావట్లేదు. ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారో... ఎంత ఆలోచించినా అంతుపట్టట్లేదు"

"నిర్ణయమా.... అసలేం మాట్లాడుతున్నారు మీరు"

"సందీప్‌తో మీ పెళ్లి త్వరలోనే అని అందరూ అనుకుంటున్నారు"

పక్కనే బాంబు పడ్డట్లుగా అదిరిపడింది సారిక. "వ్వాట్... సందీప్‌తో పెళ్లా... ఛ,ఛ ఆలోచించడానికే మనసొప్పట్లేదు. అయినా ఇదంతా మీకెవరు చెప్పారు"

"విచిత్రంగా ఉందే... ఆఫీసులో అందరూ మీ ఇద్దరి గురించే చర్చించుకుంటున్నారు. ఎంతైనా మీ పర్సనల్ కదా అని అడక్కూడదనుకున్నాను. కానీ ఎందుకో సందీప్ మనస్తత్వం మీకు తెలియజెప్పాలనిపించింది..." పాలిపోయిన ఆమె మొహం వంకేచూస్తున్నాడు సాగర్.

"అసలేం జరుగుతోందిక్కడ..."

"స్వయంగా అతనే అందరికీ చెప్పాడీ విషయాన్ని. మీరు అతనితో స్నేహంగా ఉండడం ఈ విషయాన్ని మరింత రుజువు చేసింది. అతను మీరనుకున్నంత మంచి వాడు కాదు. వీలైతే అతన్ని మర్చిపోవడానికి ప్రయత్నించండి. బెటర్ లక్" అంటూ వెళ్లిపోయాడు సాగర్.

తాను కేవలం స్నేహంగానే అతనితో మాట్లాడాననీ, అసలతన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరేమీ తనకు లేదనీ... గొంతు చించుకుని అరవాలనిపించింది సారికకు. కానీ ఆ మాటలన్నీ ఆమె గొంతులోనే ఆగిపోయాయి. ఉబికి వస్తున్న కన్నీటిని బలవంతంగా ఆపుకోవడానికి ప్రయత్నిస్తోంది.

❊ ❊ ❊

"ఏమ్మా అలా ఉన్నావేంటి" ఆలోచనల్లో మునిగిపోయిన కూతురిని లాలనగా అడిగింది శాంతి.

"అమ్మా..." అంటూ బావురుమంది సారిక. ఒక్కసారిగా ఆమె దు:ఖం కట్టలు తెంచుకుంది. నెమ్మదిగా విషయం చెప్పింది.

"పిచ్చిదానా దీనికే ఇలా భయపడతావా... ఇలాంటి వాళ్లు ఎంతో మంది నీకెదురవుతారు. ఇలా వాళ్లందరికీ భయపడితే నీవుకలలు కన్న నీ కెరీర్ ఎలా సంపాదించుకోగలుగుతావు. వాడాడుతున్న నాటకానికి రేపే తెరదించెయ్....." అంటూ చెప్పసాగింది శాంతమ్మ.

❊ ❊ ❊

"మే ఐ కమిన్ సర్..."

"ఎస్ మిస్... కమిన్... ఏంటలా ఉన్నావ్..."

"సార్... సందీప్..." ఎలా చెప్పాలో అర్థంకానట్లుగా ఆగిపోయింది సారిక.

"మీ మ్యారేజ్ గురించేనా..." ఆసక్తిగా అడిగాడు బాస్.

"నో సర్.. అసలీ రూమర్స్ ఎలా పుట్టాయో నాకర్థం కావట్లేదు. నేను అతనితో స్నేహంగానే మాట్లాడేదాన్ని. జాయిన్ అయిన మొదటిరోజు నుండి కల్పించుకుని మరీ నాతో మాట్లాడేవాడు. నేనిక తప్పదన్నట్లు మాట్లాడేదాన్ని. ప్రతి విషయంలోనూ సలహాలిచ్చేవాడు. అందుకనే నాకేదైనా డౌట్స్ వస్తే అతన్నడిగి క్లియర్ చేసుకునేదాన్ని. అంతేగానీ అతనిపై నాకు ఎటువంటి ప్రేమా లేదు. ఈ విషయం మీ దగ్గర క్లియర్ చేద్దామనే వచ్చాను. అతనెందుకు నాపై ఇలా ప్రచారం చేస్తున్నాడో నాకర్థం కావట్లేదు" అంటున్న సారిక గొంతు దు:ఖంతో పూడిపోలేదు. ఆమె తనపై జరిగిన ప్రచారాన్ని అంతటితో ఆపేయాలనుకుంది. సందీప్ ఆడుతున్న నాటకానికి తెరదించాలనుకుంది.

బాస్ విస్తుపోయి వింటున్నాడు. ఆమె కళ్లల్లోకే చూస్తున్నాడు. "మిస్ సారికా... నువ్వేం కంగారు పడకు... ధైర్యంగా ఉండు... అతని సంగతేంటో నేను చూస్తాను."

"థాంక్యూ సర్..." అంటూ లేచింది సారిక.

ఆమె అబద్ధం చెప్పట్లేదు. అవును. నిజంగా అతని పట్ల ఆమెకా ఉద్దేశ్యం ఉన్నట్లనిపించట్లేదు. తన క్యాబిన్‌లోంచి వెళుతున్న సారికవైపు చూస్తూ అనుకున్నాడతను.

❊ ❊ ❊

"సారికా... నువ్వు డైరెక్టుగా బాస్‌తో చెప్పడమేంటి. ఇది మన పర్సనల్. నువ్వు నన్నడగాలి..." కాంటీన్‌లోకి రాగానే గట్టిగా అరుస్తున్నాడు సందీప్. లంచ్ అవర్ కావడంతో చాలా మందికొలీగ్స్ అక్కడున్నారు.

సారిక భయపడలేదు. "మిస్టర్ సందీప్... మర్యాదగా మాట్లాడు. అయినా మన మధ్య పర్సనల్స్ ఏంటి... వినడానికే అసహ్యంగా" ఛీత్కారంగా అంది సారిక.

"సారీ... ఏదో ఆవేశంలో మిమ్మల్ని 'నువ్వు' అన్నాను గానీ... ఇది వరకెప్పుడైనా అలా మాట్లాడానా..."

"నువ్వు, నీ అనుకునేంత చనువు మనమధ్య లేదనుకుంటాను" స్పష్టం చేసింది సారిక. "నువ్వు నాపై ఇలా ప్రచారం చేసేటప్పుడు నన్నడిగావా. కనీసం నీ మనసులో ఉద్దేశ్యం నాకు చెప్పావా. లేదే... స్నేహం పేరుతో నాతో పదే పదే మాటలు కలిపావ్. సీనియర్ కదా అన్న ఉద్దేశంతో నేను మాట్లాడాను. అదే అదనుగా తీసుకుని సారిక నన్ను ప్రేమిస్తోందనీ, ప్రేమనేదే లేకపోతే ఆమె నాతో ఎందుకు మాట్లాడుతుందనీ అందరినీ నమ్మించావ్. నువ్వాక... ఛీ... నిన్ను చూస్తుంటేనే కంపరం పుడుతోంది"

"అయినా... నీకెంటంత పొగరు. ఇప్పుడు మనమిద్దరం ప్రేమించుకున్నామన్న విషయం దాదాపు అందరికీ తెలిసిపోయింది. ఇది తెలిసినవాళ్లెవ్వరూ నిన్నుపెళ్లి చేసుకోవడానికి ముందుకు రారు. ఇక నీకు నేనే దిక్కు. నేనిప్పుడే నిన్ను చేసుకోకపోయినా నీవేమీ చేయలేవు." అది ఆఫీసన్న సంగతే మర్చిపోయాడు సాగర్.

"వెల్... నిన్ను ప్రూవ్ చేయాల్సిన బాధ తప్పింది. నీకారెక్టర్‌ను నువ్వే నిరూపించుకున్నావ్." వెనుకనుంచి మాటలు వినిపిస్తున్నాయ్.

సందీప్ విస్తుపోయి చూస్తున్నాడు.

"సర్.. అది..." నసిగాడు సందీప్

"సందీప్ ఇంకేం చెప్పకు. పైకి అందంగా కనిపిస్తున్న నీ మనసులో ఇలాంటి విషపు ఆలోచన దాగి ఉందని నేను గమనించలేకపోయాను. రైట్ నౌ యూ ఆర్ డిస్మిస్డ్..."

ఏంజరిగిందో జీర్ణించుకోలేకపోతున్నాడు సందీప్. కొలీగ్స్ అందరూ మౌనంగా ఉన్నారు.

"వెల్ డన్ సారికా... స్టాఫ్ అందరిలోకీ చిన్న పిల్లవైనా చాలా తెలివిగా ఈ సమస్యనుంచి బయటపడ్డావ్. సందీప్ నిజస్వరూపాన్ని బట్టబయలు చేశావ్."

❊ ❊ ❊

"అమ్మా... నువ్వే నాకు ఈ సలహా ఇవ్వకపోతే... ఈ పాటికి నేనేమైపోయేదాన్నో కదా..." అమ్మ ఒళ్లో పడుకుని, అమ్మ చేతులకున్న గాజులు వెనక్కూ ముందుకూ సరిచేస్తూ అడిగింది సారిక.

"పిచ్చిదానా... నేనెప్పుడూ నీ తోడుంటానా చెప్పు. ఇలాంటి వాళ్లు చాలా మంది నీకెదురవుతారు. సరైన సలహా ఇవ్వడానికి ప్రతిసారీ నీ వెంట నేను ఉండకపోవచ్చు. అప్పుడూ నువ్వు భయపడకూడదు. నువ్వు గెలవాలి. జీవితంలో ఎప్పుడూ ఓడిపోకూడదు. అదే నా కోరికరా..." అంటూ చెబుతున్న అమ్మ మాటలను అలాగే వింటోంది సారిక.

"అవును... నేను గెలవాలి. ఎప్పుడూ ఓడిపోకూడదు" మనస్సులో అనుకుంటూ అమ్మ ఒళ్లోనే నిద్రలోకి జారిపోయింది సారిక. ✪

రెండోతప్పు

"ఏమండీ ఓనరుగారూ! ఈ నెల జీతంలో రెండొందలు తగ్గించారెందుకండీ?" అడిగాడు ధర్మారావు. "అదా! గతనెల నీకు ఇవ్వాల్సిన దానికన్నా రెండొందలు ఎక్కువిచ్చానయ్యా. అప్పుడు నోరుమెదపకుండా తీసేసుకున్నావు. ఇప్పుడు పెద్ద తప్పుజరిగినట్లు నిలదీస్తున్నావే" అన్నాడు ఓనరు. "అదేనండీ. గతనెల మీరు చేసింది మొదటి తప్పుగాబట్టి క్షమించాను. మళ్లీ రెండోతప్పుచేస్తే ఎలా?" అన్నాడు ధర్మారావు.

- ఎం.వి.ఎస్

సెన్సూ కామన్ సెన్సు

రుక్మిణి

మూతలు

మా మనవరాలికో జబ్బుంది. దాన్ని జబ్బు అనాలో... మతిమరుపు అనాలో ... అలవాటనాలో... నాకర్థం కావడం లేదు. అయితే తనతోనే ఈ విషయం ప్రస్తావించి దానిగురించి ఆరా తీసినపుడు తన సమాధానం విని నేను నోరెళ్లబెట్టాను.

"ఏమే కల్యాణీ... వేమేదైనా రాయాలనుకున్నపుడు పెన్ను క్యాపు(మూత) తీసి దాన్ని పెన్నుకే తగిలించి రాసుకుంటాం. రాయడం అయిపోయిన తర్వాత తిరిగి పెన్నుకు బిగించి జేబులో లేకపోతే టేబుల్‌మీద పెడతాం. మరి నీ పెన్నులకు మూతలుండవు. మూతల్లేని పెన్నులన్నింటినీ ఓ బాక్స్‌లో వేసి వాడుకుంటావే. ఇదేం అలవాటు?" అన్నాను కళ్ళెగరేస్తూ.

"తాతయ్యా... మనం రాసేది పెన్నుతోకదా...! మూతతో కాదుకదా...! అలాంటప్పుడు అది లేకుంటే వచ్చే నష్టమేంటి?"

"అది కాదమ్మా, అసలు సంగతి చెప్పు.. వాటిని ఎక్కడైనా పెట్టి మరచిపోతావా? నువ్వు వాటిని పెన్నుకు వెనుక ఎందుకు తగిలించి రాసుకోవు?"

"బోర్... అది లేకపోతేనే నాకు మంచిగా రాయాలనిపిస్తుంది. అయినా అదెందుకు తోకలాగా... తాతయ్యా...! నీకు మరీ చాదస్తం ఎక్కువైపోతోంది. పెన్నుకు మూతలు లేకపోతే అవి రాయవా? సమ్మె చేస్తాయా? పోనీ సిరా కక్కుతాయని భయపడటానికి ఇంకు పెన్నులు కావు కదా మనం వాడేవి. అన్నీ బాల్ పెన్నులే కదా...!"

నాకు మాట్లాడటానికి నోరు రాలేదు.

★ ★ ★

పదేళ్లయిపోయాయి. మనవరాలి చదువు పూర్తయింది. డిగ్రీ చేసింది. ఉద్యోగం చేయడానికి బదులు పెళ్ళి చేసుకుంది. అయినా అది ఆ అలవాటు నుండి బయట పడలేకపోతోంది. నేనోసారి దాన్ని చూడటానికి వాళ్లింటికెళ్లాను. వెళ్లేసరికి ఇంట్లో చిన్నపాటి రణరంగమే సాగుతోంది.

"ఏంటీ ఫ్రిజ్‌లోని నీళ్ల సీసాలకు ఒక్కదానికీ మూతల్లేవు? అసలు మూతలన్నీ ఏం చేశావ్?" అని వాళ్ళాయన కేకలేస్తున్నాడు.

"ఏం మూతల్లేకుంటే బాటిల్స్‌లో నీళ్లు చల్లబడవా? ఫ్రిజ్‌లోని సీసాలకు మూతల్లేకుంటే మునిగి పోయేదేమీ లేదు. అవి బాగానే చల్లబడతాయి". కల్యాణి పని చేసుకుంటూనే తనదైన ఫక్కీలో సమాధానమిచ్చింది.

అప్పుడే లోపలికి అడుగుపెట్టిన నన్ను చూస్తూ "చూడు తాతయ్యా... ఇదీ వరస. ఏం చేయమంటారు? రేపు అన్నం, కూర గిన్నెలమీద కూడా మూతలెందుకంటే నేనేం చెప్పేది? మీరే చెప్పండి" అంటూ అతను నిస్సహాయంగా నావంక చూశాడు. కోపాన్ని దిగమింగుతూ పేపర్లో తలదూర్చాడు.

నాకర్థమైంది. అది నా మనవరాలి బలహీనత. దీన్నుండి తను బయటపడలేకపోతోంది. పైగా ఆ బలహీనత తాలూకూ లక్షణాలు దాని జీవన విధానంలో వివిధ రూపాల్లో విస్తరిస్తున్నాయి. అవి చాలా సమస్యలు తెచ్చిపెడ్తున్నాయన్నమాట అనుకుని తల పంకించాను.



తర్వాత ఒంటరిగా కూర్చోబెట్టి నెమ్మదిగా చెప్పాను. "పెన్నుల మూతలు, సీసాల మూతలు, డబ్బాల మూతలు తీసి పారేయడం సరదాగానే ఉండొచ్చు. నువ్వు లోతుగా ఆలోచించడం లేదు. అది విచ్చలవిడితనానికి, క్రమశిక్షణారాహిత్యానికీ సంకేతం. నీ సంసారాన్నే తీసుకో- ఈ నిర్లక్ష్యం చాలా సమస్యలు తెచ్చిపెడుతుంది. చివరికి ఇదెటు దారితీస్తుందంటే సంసారంలోని గుట్టుమట్టులను నువ్వు ఏమాత్రమూ దాచుకోలేవు. ఇతరులను నొప్పించే నీ ఆలోచనలను నీలో అణచుకుని ఉంచుకోలేవు. ఓపెన్‌గా కామెంట్స్ చేస్తావు. కుటుంబ రహస్యాలను కడుపులో దాచుకోలేవు. క్రమంగా నీభర్త, పిల్లలు అందరూ నీకు దూరమవుతారు. గుప్పిట మూసి ఉన్నప్పుడే విలువ. వింటున్నావా...? నోరు పారేసుకోవడం నీకిపుడిపుడే అలవాటవుతోంది. కారణం ఈ బలహీనతే! ఇక ముందైనా నీ అలవాటును మార్చుకుంటే మంచిది. బాగా ఆలోచించమ్మా" అన్నాను నచ్చచెప్పే ధోరణిలో.

అలాగేనన్నట్లు నా మనవరాలు బుద్ధిమంతురాలిలా తలూపడంతో నేను 'హమ్మయ్య...!' అని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను. ✪

సమీక్షణం

జ్వాలా ముఖి

'కార్పొరేట్' వ్యాపార దుర్మార్గం

ఒకరికి లేక ఇద్దరికి బదులుగా అనేకమందిని భాగస్వాములుగా (షేరు హోల్డర్లు)గా చేసి వారిమీద అజమాయిషీతో నడిపే సమిష్టి వ్యాపారమే కార్పొరేట్ వ్యాపారం. కంపెనీలు కలిసి పనిచేస్తాయి. వాణిజ్య వేత్తలు భాగస్వామ్యులుగా పనిచేస్తారు. "గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్"గా ఏర్పడి ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున వ్యాపారం చేసే కంపెనీల వ్యవహారం కార్పొరేట్. ఈ వ్యవహారం తెలిపే హిందీ సినిమా "కార్పొరేట్".

ముంబాయిలో 'మార్వాగ్రూప్ ఇండస్ట్రీస్' చైర్మన్‌గా రాజ్‌బబ్బర్. 'సెహగల్ గ్రూప్ ఇండస్ట్రీస్' చైర్మన్‌గా సెహగల్. ఉభయులు ప్రభుత్వపరమైన ఆయాప్రాజెక్టుల టెండర్లకు పోటీపడతారు. వాటిని సంపాదిస్తారు. ఉభయులకూ మహారాష్ట్ర మంత్రి అండదండలుంటాయి.



వాటాలు యధాతథంగా చేరతాయి. "మార్వా" యజమాని రాజ్‌బబ్బర్‌కు ''ఒక బాబా'' ఆశీర్వాదాలుంటాయి. ఆయన సలహా మేరకు పనులు నిదానంగానూ, నిలకడగానూ, నిబ్బరంగానూ సాగుతాయి. నీలపు ఉంగరపురాళ్లు అచ్చివచ్చేవని నమ్మకాలుంటాయి. ప్రతిరోజూ రకరకాల వజ్రాల ఉంగరాలను అదృష్టాన్ని బట్టి ధరిస్తాడు.

''నిశి''అనే అమ్మాయి, కలకత్తాలో వివాహం చేసుకుంటుంది. నాలుగు నెలలకే కాపురం చెడుతుంది. విడాకులు తీసుకుంటుంది. ముంబాయి చేరుకుంటుంది. అనేక కష్టాలు పడి "సెహగల్ కార్పొరేట్'' లో పనిచేసి అత్యున్నత స్థాయికి ఎదుగుతుంది. రూపానికి తగినట్లు ముందుచూపు, వ్యూహం నడపడం, ప్రతిపనినీ జయప్రదం చేయడం "నిశి" (బిపాసాబసు) అందెవేసిన చేయి. ఎదుట పక్షంవారి వ్యాపారరహస్యాలు సేకరించడంలో 'నిశి' సాటిలేని మేటి. అందుకోసం ఆమె ఏం చేయడానికైనా వెనుకాడదు.

సెహగల్ (రజత్‌కపూర్) ఎలాగైనా లాభం సాధించాలనే వాడు. ఏ విలువలూ పాటించడు. అతని బావమరిది (కె కె మీనన్) దెబ్బతిన్న వ్యాపారి. అక్క బలవంతం మీద సెహగల్ కార్పొరేట్‌లో వ్యూహవేత్త అవుతాడు. అందుకు నిశి స్నేహ సహకారాలందిస్తుంది. ఇద్దరికీ జీవితపు కొరత వల్ల సాన్నిహిత్యం ఏర్పడుతుంది. రెండు కంపెనీల మధ్య "టెండర్ల విషయం"లో భయంకర పోటీ ఎప్పుడూ ఉంటుంది. దాన్ని ఈ దంపతులు కాని జంట సాధిస్తారు.

టెండర్లు మహారాష్ట్ర మంత్రి పుణ్యాన తారుమారవుతుంటాయి. మార్వా కంపెనీ గురువు "బాబా" అన్నింటినీ సర్దుతాడు. మార్వా కంపెనీ "మినరల్‌వాటర్" ఫ్యాక్టరీ తెరవడానికి అనుకూలమైన స్థలం సంపాదిస్తుంది. పనికి పూనుకుంటుంది. నాలుగు నెలల్లో ఉత్పత్తిని ప్రారంభించబోతామని ప్రకటిస్తుంది ఆ కంపెనీ యజమాన్యం. ఈ లోగా సెహగల్ కంపెనీ యజమాని (రజత్ కపూర్) విదేశీ కంపెనీ భాగస్వామ్యం, ఆర్థిక సహకారం సంపాదిస్తాడు. నెలరోజుల్లో "కూల్ డ్రింక్సు" ఉత్పత్తి చేయబోతున్నట్లు ప్రకటిస్తాడు. అందుకు తగిన ఫ్యాక్టరీ నిర్మాణం బాటల్ కంపెనీ వ్యవహారం నడుపుతాడు.

కూల్ డ్రింక్స్ "జస్ట్‌చిల్" ప్రకటనను సెహగల్ కంపెనీ టీవీ ఛానెళ్ల ద్వారా "లాంచ్"చేస్తుంది. దీనితో మార్వాకంపెనీ మినరల్ వాటర్ కంపెనీ ప్రాజెక్టు దెబ్బ తింటుంది. ఈ వ్యవ హారమంతా కట్టు దిట్టంగా నడిపిన జాణ "నిశి". ఆమె వ్యూహం ప్రకారం ఎదుటి కంపెనీలోని భాగ స్వాముల అన్ని రకాల బలహీనతలను చురుగ్గా వినియోగించుకుంటుంది. విజయం సాధిస్తుంది. ఈ వ్యవహారంలో తాగుడు, లంచాలు మోసాలు, వ్యభిచారాలు ఏవీ తప్పుకాకుండా కార్పొరేట్ కల్చర్‌లో భాగంగా, చాలా సహజంగా సాగిపోతాయి.

దెబ్బతిన్న 'మార్వా' యజమాని రాజ్‌బబ్బర్, సెహగల్ కంపెనీవారి "జస్ట్ – చిల్" కూల్‌డ్రింక్సులో "పెస్టిసైడ్స్" (పురుగుల మందు) ప్రభావముందని ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి, "శాంపిల్స్" సేకరించి ఉత్పత్తి సాగకుండా అడ్డుపడతాడు. కార్పొరేట్ పరువు ప్రతిష్ట బజారున పడుతుంది. షేర్ల ధరపడిపోతుంది. ఇదే అదననుకొని రాజ్ బబ్బర్ (మార్వా కంపెనీ) ఎదుటి పక్షం షేర్లు చాలా భాగం కొనేస్తాడు. అందుకు మంత్రిసాయమూ, బాబా ఆశీర్వాదాలూ ఉంటాయి.

మార్వా కంపెనీ (రాజ్‌బబ్బర్) వారు కోర్టులో కేసువేస్తారు. "పెస్టిసైడ్ చిల్ డ్రింక్సు" ప్రమాదకరమని "పబ్లిక్ లిటిగేషన్ కేసు" వేస్తాడు. తరచూ తానుచందాలు ఇచ్చి పెంచే "స్వచ్ఛందసంస్థ" (ఎన్జీవో)లు ప్రదర్శనలు నిర్వహిస్తాయి. టీవీ ఛానెళ్లు ఊదరగొడతాయి. పత్రికల పతాక శీర్షికలు కూల్ డ్రింక్సు ప్రమాదకరమని రాస్తాయి. ప్రాజెక్టు పని ఉత్పత్తి వ్యాపారం బజారున పడతాయి. సెహగల్ కంపెనీ మరణశయ్యపై పడుతుంది. మహారాష్ట్రమంత్రి ఏమీ చేయలేని దశ. కేంద్ర మంత్రి జోక్యం. ఒక పార్టీ ఆధీనంలో కేంద్రప్రభుత్వం, మరో పార్టీ ఆధీనంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఉంటాయి. ఇద్దరి పరువూ బయట పడేదశ.

ఈ లోగా సెహగల్ కంపెనీ యజమాని బావమరిది (కె.కె. మీనన్) తన తొందరపాటువల్లే "పెస్టిసైడ్" కూల్ డ్రింక్స్‌లో ఉన్నట్లు వచ్చిందనీ, తానే బాధ్యత వహిస్తాననీ అంటాడు. అతడు ఒకే కుటుంబానికి చెందిన వాడు అవుతాడనీ, దాని వల్ల ప్రయోజనం ఉండదనీ యాజమాన్యం తేలుస్తుంది. బజారున పడ్డ కంపెనీ ప్రతిష్ట అందరినీ పీడిస్తుంది.

చివరకు ఇన్నాళ్ల కంపెనీకి కీలకంగా పనిచేసిన 'నిశి' ఆ బాధ్యతను తన నెత్తిన వేసుకుంటుంది. కేంద్ర, రాష్ట్రమంత్రులు ఉభయ శత్రు కంపెనీలను ఒకచోట కూర్చో బెట్టి ఒక పథకం వేసి నిశి వల్ల పొరబాటు జరిగిందనీ, అన్ని కేసులూ వాపసు తీసుకుంటారనీ, నిశిని తక్కువ సమయంలో బెయిలు మీద తెస్తారనీ మంత్రులు, ఉభయకంపెనీల వారు బాబా ఆశీర్వాదాలతో ఒప్పందం కుదుర్చుకుంటారు. నిశిని పోలీసులు అరెస్టు చేస్తారు. ఈ కుదిరిన ఒప్పందం విషయాలు తెలుసుకున్న సెహగల్ కంపెనీ యజమాని బావమరిది (మీనన్) తన బావను హెచ్చరిస్తాడు. బండారం బయటపెడతానంటాడు. 48 గంటల్లో నిశిని బెయిలుమీద తీసుకురాకుంటే అంతా తలకిందులవుతుందని హెచ్చరిస్తాడు. ఎక్కువమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గద్దించి తన ఫ్లాట్‌కు వెళ్లిపోతాడు.

మర్నాటి ఉదయం ఫ్లాట్ పైనుండి కిందికి తోయడం వల్ల నిశిత్ (బావమరిది) హత్య జరిగిందని, కాదు ఆత్మహత్యని చర్చ ప్రారంభమవుతుంది. చెడిన బతుకును బాగు చేసుకోవడానికి నిశి నిశిత్‌లు ప్రేమించుకుంటారు. నిశిత్ హత్య. నిశి జైలు పాలవుతుంది. అక్కడే పిల్లవాణ్ని కంటుంది. ఒక నిండు జీవితం ఒక స్వప్నలోకం ఒక ఆత్మీయప్రేమ భగ్నమవుతాయి. ఒక ప్రశాంత జీవితం కోరుకునే జంట విషాదాంతమౌతుంది. హీరో హీరోయిన్ల ప్రసక్తిలేని ఈ సినిమాను కట్టుదిట్టమైన స్క్రీన్‌ప్లేతో రూపొందించిన దర్శకుడు మధుర్ భండార్కర్. రాజ్‌బబ్బర్ చాలా గొప్పగా నటించాడు. బిపాసాబసు నిశి పాత్రలో తక్కువ మాటల్లో ఎక్కువ నిగ్రహం చూపింది. బావమరిది పాత్రలో మీనన్ చాలా మానవీయంగా కనబడతాడు. చాలా గంభీరమైన ఈ సినిమాలో మాటలు తెలివిగా ఉన్నాయి. సూఫీ పాటలు అప్రధాన కాలక్షేపంగా ఉన్నాయి. నాట్యాలు అంతే. పాత్రలను కథే నడుపుతుంది. ఇందులోను ఒక అటెండర్ అడిగిన ప్రశ్నకు మరో అటెండరు ఇచ్చిన సమాధానం "ఒకరు కాక అందరూ కలిసి చేసే ఘోరం కార్పొరేట్". ఇది అక్షరాలా సత్య ప్రపంచీకరణ దుర్మార్గం. "ప్రపం చీకరణ" వల్ల సంక్రమించిన ఘరానా కంపెనీల వ్యాపారం ఎంత అమానవీయంగా, నిర్దాక్షిణ్యంగా ఉంటుందో ఈ హిందీ సినిమా వల్ల తెలుస్తుంది. ✪

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్,
ఫోన్ : 9849130141
హిప్నో కమలాకర్

నేను ఇంటర్ సెకండియర్ చదువుతున్నాను. వయస్సు 19 సంవత్సరాలు. నాకు ఐదు సార్లు ఫిట్స్ వచ్చాయి. రెండుచోట్ల వైద్యం చేయించుకున్నాను. నయం కాలేదు. చివరిగా కాకినాడలో వైద్యం చేయించుకున్నాను. ఆ తరువాతే ఫిట్స్ తగ్గాయి. చాలా సంతోషపడ్డాను. కొద్ది రోజుల తర్వాత... ఏదో తెలీని ఆందోళన మొదలైంది. చెడు ఆలోచనలు రావడం మొదలయ్యాయి. భయంకరమైన ఆలోచనలొస్తున్నాయి. రాత్రిపూట నిద్రపోవాలంటేనే భయమేస్తోంది. కలల్లో పాములు, గేదెలు, తేళ్లు కన్పిస్తున్నాయి. అమ్మానాన్నలకు చెప్పాలన్నా భయమేస్తోంది. అంతేకాదు చాలా పిచ్చి ఆలోచనలొస్తున్నాయి. రోజురోజుకూ నేను పొట్టివాణ్ణయిపోతున్నట్లనిపిస్తోంది. నా ఎత్తు ఆరడుగులు. అయినా నాకంటే పొడుగ్గా ఉన్నవాళ్లను చూసి బాధపడ్తుంటాను. అలాగే నేను సన్నగా ఉంటాననీ, నా బట్టలు నాకు చాలా వదులుగా ఉంటాయనీ అన్పిస్తుంటుంది. నా గడ్డం కింద ఏదో ఉన్నట్లూ, నన్ను ఎవరో తాడు కట్టి లాగుతున్నట్లు అన్పిస్తుంది. ఎక్కడైనా మూత్ర విసర్జన చేసేటప్పుడు ఎవరూ లేకపోయినా సరే చాలా చికాకుగానూ, భయంగానూ ఉంటుంది. అన్నం తినేటప్పుడు అవే స్థలాలు గుర్తుకొస్తున్నాయి. ఈ పిచ్చి పిచ్చి ఆలోచనలు పోవాలంటే ఏం చేయాలి? నాకు కౌన్సిలింగు తీసుకునే ఆర్థిక స్తోమత లేదు. తగిన సలహా ఇవ్వండి.

రామచంద్ర, ఖమ్మం.

నీ పరిస్థితి రీత్యా సైకో థెరపి, గైడెన్స్ & కౌన్సిలింగ్ విధానాలు సపోర్టివ్ థెరపిగా మాత్రమే ఉపయోగ పడతాయి. నీ సమస్య చాలా తీవ్రంగా ఉంది. అందుకే స్వీయ ప్రయత్నంతో బయటపడడం అనుకున్నంత సులభం కాదు. అందుబాటులో ఉన్న సైక్రియాట్రిస్టులను కలవండి. ఫలితం కనిపిస్తుంది. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సైకియాట్రిస్టులుంటారు.

వారిని కలవండి. చికిత్సతో పాటూ మందులు ఉచితంగా లభిస్తాయి. కొన్ని నెలల నుండి కొన్ని సంవత్సరాలపాటు మందులు వాడవలసి ఉంటుంది.

నేను ప్రస్తుతం బియిడి చదువుకుంటున్నాను. ఒక అమ్మాయిని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. ఆమె నా క్లాస్‌మేట్. ఈ విషయాన్ని ఆమెకు చెప్పాను. ఆమె ఒప్పుకుంటే పెళ్లి చేసుకుంటాననీ చెప్పాను. ఆ అమ్మాయి తన అభిప్రాయాన్ని చెప్పనే లేదు. పైగా నాతో తక్కువగా మాట్లాడుతోంది. నాకు ఈ విషయం చాలా బాధకలిగిస్తోంది. చాలా డిప్రెషన్‌కు లోనయ్యాను. చదువు పట్ల శ్రద్ధ చూపించలేకపోతున్నాను. ఆ అమ్మాయిని మర్చిపోలేను. ఆ అమ్మాయి నన్ను అర్థం చేసుకోవాలంటే ఏం చేయాలో సలహా ఇవ్వండి.

నరేష్, నల్లగొండ

బి.యిడి. చదువుకుంటున్నానని చెప్పావు. బహుశా ఈ విద్యా సంవత్సరంలోనే మీ ఇద్దరి మధ్యా పరిచయం ఏర్పడి ఉంటుంది. అంతకు ముందు మీ మధ్య ఏ పరిచయమూ ఉండకపోవచ్చు. అంటే మీ పరిచయం అయి కొన్ని నెలలు మాత్రమే అయి ఉండవచ్చు. నీవు కొంచెం నిదానంగా ఆలోచించ వలసింది. ఆమె గత చరిత్ర పట్ల అవగాహన ఏర్పరచుకోవాల్సింది. ఆ తరువాత ఆమెను సంప్రదిస్తే బాగుండేది. అలా కాక ఆమె నీకు నచ్చింది కదాని ప్రేమ- పెళ్లి ప్రతిపాదనను ఆమె ముందుంచడం సరైన పద్ధతి కాదు. ఆమె ఇదివరకు ఎవరినైనా ప్రేమించి ఉండవచ్చు. లేదా ఆమెకు వేరే ఆలోచనలు ఉండవచ్చు. ఆమె పట్ల అవగాహన ఏర్పడిన తరువాత చెప్పి ఉంటే మంచిగా ఉండేది. ప్రస్తుతం నీవు మరికొంత కాలం పాటు వేచి ఉండటం తప్ప చేయగలిగేదేం ఉండదు. కెరీర్ ట్రాక్‌లో ఉన్నప్పుడు దానికి, ప్రేమ ఒక కాంప్లిమెంట్‌గా, సపోర్ట్‌గా ఉండాలే తప్ప అడ్డుగోడ కాకూడదు.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమస్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ **శ్రీ హిప్నో కమలాకర్** తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

ప్రవీణ్‌కుమార్

నరాల రిపేరుకు 'పట్టు'

మాంచి మెరుపుతో, చొక్కాలు, చీరలు, చీనీచీనాంబరాలతో శరీరానికి అందాన్నిస్తూ వచ్చిన సిల్కు ఇప్పుడు మన దేహ మరమ్మతుకు ఉపయోగపడబోతోంది. అదేదో పైపై మెరుగుల కోసమే కాదు, ఏకంగా మన నాడీ వ్యవస్థ మరమ్మతుకు 'పట్టు'బట్టవచ్చని తేల్చారు వైద్యనిపుణులు. దెబ్బతిన్న నాడుల రిపేరుకు 'సిల్కు' ఎంతగానో ఉపయోగపడుతుందని బ్రిటన్ శాస్త్రవేత్తల తాజా పరిశోధనల సారాంశం.



సిల్కుపోగుల చుట్టూ క్రమంగా వృద్ధి చెందుతున్న నాడీకణజాలం

అంటే.. నరానికో 'సిల్కు'పోగు అన్నమాట.

దెబ్బతిన్న నాడుల వద్ద సిల్కు పోగులను పరుస్తారు. దానికి మరికొన్ని రసాయనాలు కలిపి ఫైబర్‌లా తయారు చేస్తారు. అది బలంగా వేలాడదీస్తే.. వాటి ఊతంగా నరాలూ పెరుగుతున్నాయని, కణాలు బలోపేతం కావడానికీ, గుండె సంబంధిత మరమ్మతులకూ ఈ సిల్కు పోగులు ఉపయోగపడుతున్నాయని బ్రిటన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ పరిశోధనకుగాను ఈ సంవత్సరపు ట్రస్ట్ బయోమెడికల్ అవార్డ్ లభించింది వారికి.

సాధారణ పట్టు క్షేత్రాల నుంచి వచ్చిన దాన్ని మరింతగా అభివృద్ధి తయారయ్యాక, దెబ్బతిన్న కణాల బిగింపునకు దాన్ని వాడుతారు. 'ఇక్కడ సిల్కు పోగులు కణాలను అంటుకట్టేందుకు ప్రయత్నిస్తాయి' అని లండన్‌లోని క్వీన్ మేరీ వైద్య, దంత కళాశాల నాడీపరిశోధకులు ప్రొఫెసర్ జాన్ ప్రీస్ట్లే చెప్పారు. ఈ పరిశోధన బృందానికి ఈయనే నాయకత్వం వహించారు. 'నాడీకణజాలంపై సిల్కును ఎలా ప్రయోగించవచ్చన్నదానిపైనే మా పరిశోధన సాగింది. జంతువుల్లో తొలుత ప్రయోగించిన తర్వాతే దాన్ని ఫలితాలపై మాకు పూర్తి నమ్మకమేర్పడింది' అని ప్రీస్ట్లే చెప్పారు. సిల్కు పోగులయితే నాడీకణజాలంలోని గ్యాప్‌కు తగినట్లుగా ముడేయవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. మిగిలిన ఫైబర్‌కన్నా సిల్కుపోగులే ఎక్కువ ఉపయోగకరమని, పైగా విషతుల్యం కాదని అంటున్నారు. కీళ్ల పనికి సంబంధించిన బాహ్య నాడీ వ్యవస్థలో మరింత సమర్థవంతగా ఈ 'పట్టు' ఉపయోగపడుతుందని పరిశోధనల సారాంశం. అంటే ఓ వ్యక్తి చేయి తెగిపోయిన పక్షంలో ఇలాంటి వైద్యానికి, ఆ కణజాలం తిరిగి అతుక్కోవడానికి సిల్కు ఉపయోగపడుతుందని నిపుణులు ఉదహరిస్తున్నారు. దెబ్బతిన్న గుండె సంబంధిత కణజాలానికీ ఈ సిల్కు వాడకం ఎంతవరకూ ఉపయోగపడుతుందన్న అంశంపై ప్రస్తుతం ఈ బృందం పరిశోధనలు సాగిస్తోంది.

ప్లీజ్ చెప్పవా...

• జాదూగర్ జానేదేవ్ ఒక చెయ్యితిరిగిన మెజీషియన్. అదపాదడపా ప్రదర్శనలిస్తూండేవాడు. ఓసారి ముంబైలో ప్రదర్శన ఇచ్చినప్పుడు చూసి ముచ్చటపడ్డాడో షిప్పు కెప్టెన్. తన పాసెంజర్ షిప్పులో ప్రయాణికుల ముందు మేజిక్‌షోలు చేస్తే మంచి జీతం ముట్టజెప్తానన్నాడు. అలా జానేదేవ్ ఓ పడవలో రెగ్యులర్‌గా మేజిక్‌షోలు చేస్తూండేవాడు. ప్రయాణీకులు మారిపోతుండేవారు కానీ షిప్‌కెప్టెన్ మారడు కదా. ఆ కెప్టెన్‌కు ఓ మాటలు నేర్చిన చిలకుండేది. జానేదేవ్ మేజిక్‌షోలు చూసిచూసి ఆ చిలకకు విసుగెత్తింది. దాంతో జానేదేవ్ షో ఇస్తూన్నప్పుడు మధ్యలో అతగాడి ట్రిక్కుల బండారం బైటపెట్టేస్తూండేది. "అదిగో మీరు తీసిన పేకముక్కే ఇస్పేటాసనుకోకండి. ఆపేక దస్తాలో కార్డులన్నీ ఇస్పేటాసులే" అనరిచేది. "ఇదిగో మీకు ముందు చూపించిన టోపీ వేరు. ఇప్పుడు చూపిస్తున్నది వేరు. ముందే పువ్వులు దాచిన మరోటోపీ లోంచి మీకు పువ్వులు తీసి చూపిస్తున్నారు" ఇలా జానేదేవ్ బండారం బైటపెట్టేస్తూండేదా చిలక. పాపం జానేదేవ్ ఆ చిలకనేమీ చెయ్యలేడు కదా. ఎందుకంటే అది కెప్టెన్‌గారి ముద్దుల చిలక. ఇలా ఉండగా ఓ రోజు ఆ షిప్పు సముద్రం మధ్యలో మునిగిపోయింది. జానేదేవ్ ఎలాగోలా ఓ బల్లచెక్కను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నాడు. కెప్టెన్‌గారి ముద్దుల చిలక బల్లచెక్క అంచున వాలింది. జానేదేవ్‌కు ఆ చిలకంటే తెగకసిగా ఉందిగానీ బల్లచెక్క పట్టుజారితే ప్రాణానికే ముప్పు. అందుకని ఆ చిలకను నమిలిమింగేసేలా చూస్తూ తిట్టుకుంటూ అలా ఉండిపోయాడు. ఓ వారం గడిచింది. అప్పుడా చిలక నోరువిప్పింది. "సరే! నేనోడిపోయానని ఒప్పేసుకుంటున్నాను. నీ ట్రిక్కులన్నీ అర్థమయ్యాయి కాని ఈ ఒక్కటే అర్థం కాలేదు. ప్లీజ్, ఆ షిప్పునెలా మాయం చేశావో చెప్పవా..."

- ఎం.వి.ఎస్

కొత్త పుస్తకాలు

మానవీయ కోణపు అంచులకు...



సొంతగొంతుతో చిక్కటి కవిత్వాన్ని నిరంతరం పండించడం సులువైన వ్యవహారం కాదు. ఎంతో సాధన కలిగిన అక్షర ప్రేమికులకు మాత్రమే అది సాధ్యమవుతుంది. 'అక్షరాల్లో దగ్ధమై..'అని కవి అంటున్నాడంటే ఆ కవి కవిత్వంతో ఎంతగా పెనవేసుకుపోయాడో అని ఎవరికైనా అన్పిస్తుంది. ఆ కవితా ప్రేమికుడు, అక్షర ప్రేమికుడు మరెవరో కాదు. నిరంతర కవితా వ్యవసాయకుడుగా ఉంటూనే కవితా ప్రక్రియలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన నానీల సృష్టికర్త డా॥ ఎన్. గోపి. ఈ పుస్తకంలో కవిత్వం గురించి మాట్లాడుకోవడమంటే మానవత్వపు భిన్న పరిమళాల కవితా సుమాల మధ్య సంచరించడమే. తెలుగు కవితా ప్రపంచంలో సుప్రసిద్ధులైన గోపి కవిత్వం ఏం చెప్తుందో తెలుసుకోవాలనే వారికి కొదవ లేదు. ఈ పుస్తకంలోని కవిత్వం చదువుతుంటే కవే తన సొంత గొంతుతో వినిపిస్తున్నట్టే అన్పిస్తుంది. ప్రతిభ, ప్రాచుర్యం గల కవులు అత్యధిక ప్రజానీకానికి ఇబ్బంది కలిగే అంశాలను కవిత్వీకరించకుండా వదిలిపెట్టరు. ఈ కవీ అంతే."ఈ రోజు/ అమెరికాను వ్యతిరేకించకపోతే/అమ్మను వ్యతిరేకించినట్లే/ఇవాళ/డాలరును ద్వేషించకపోతే/అంతర్జాతీయ జాలరిగా మారినట్టే/ ...../ ఎగిరెగిరి పడుతున్న ఈ మొరటుగద్దకు/ప్రపంచం చిన్నదిగా కనిపిస్తుంది/దాని రెక్కలు తెంచి/ మనిషి ఎంత పెద్దవాడో చెప్పాలి" (ద ఈగిల్) అమెరికా సామ్రాజ్యవాద ధోరణికి పెద్ద యెత్తున ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తమవుతున్న సందర్భంలో భాగంగా కవి స్పందన ఇది.

"పొద్దుటి నుంచి/జెండా మోస్తున్నాను/చేతులు ఒకటే గుంజుతున్నాయి/పరవాలేదు/ ప్రజల ఆకాంక్షల్నీ/ఆగ్రహాన్ని కదా/నేను మోస్తున్నది" (నిజం). ఈ వాక్యాలు చదివినపుడు మరో ప్రముఖ కవి కీ.శే. అలిశెట్టి ప్రభాకర్ కవిత "సమిష్టి బాధల/సుదీర్ఘ శ్వాస/ఒక ఊరేగింపు (ఊరేగింపు) గుర్తుకు వస్తుంది. అలాగే శ్రీశ్రీ అన్న 'కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి' మాట గుర్తుకు రావడం సహజం. ఈ పుస్తకంలో ఇలాంటి ఉత్తేజాన్ని కలిగించే అక్షర కిరణాలు చాలానే ఉన్నాయి. కవి తన స్నేహితులను గురించి రాసినా, తన బాల్యాన్ని మోసిన గ్రామాన్ని గురించి రాసినా, తన తోటి కవితా, సాహిత్య మిత్రులను గురించి రాసినా, తనను ప్రభావితం చేసిన మహోన్నతులను గురించి రాసినా నిండుమనస్సుతో, నమ్రతతో రాసిన కవితలుగా మనలో ముద్రలు వేస్తాయి.

"భుజం మీద తుపాకి ధరించిన/శాంతి వీరుడా!/మట్టికి ముడివేసుకున్న పేగుదారంతో/ ప్రపంచమంతా ఎగిరిన పతంగానివి నువ్వు/ సొంతగడ్డమీద/ప్రవాస జీవితం గడిపిన వింత ఖైదీవి నువ్వు/అయినా/చెక్కుచెదరని గట్టి గుండెనీది/నీ ధైర్యంతో పోల్చడానికి/భూమ్మీద ఏ లోహమూ సరిపోదు" (అరాఫత్ కీ యాద్ మే) అంటూ యాసర్ ఆరాఫత్ గురించి రాసినా , "పొలాలు రాస్తున్న/కవితాక్షరాలు కదా పువ్వులు!/ పువ్వుల్ని ప్రేమించండి/మనుష్యుల్ని ప్రేమించడానికి" (సన్ ఫ్లవర్) అని రాసినా, "ఒక మహా కొండచిలువ/వీధుల్లో దూరి/వాటిని రోడ్లుగా సాగదీసి/రక్తాన్ని చప్పరించటమంటే ఇదే" (రోడ్డు వెడల్పు) అని రాసినా ఆయా కవిత మనలో ఆయా దృశ్యాల్ని రూపుకడతాయి. ఆలోచనల వైపు లాక్కెళతాయి.

"భిన్నశక్తుల సంఘర్షణలోంచి/మానవతా కుసుమాలు విరిసేవి/ఇప్పుడు/అన్ని విలువలూ డాలర్‌వేడికి/కరిగిపోతున్నాయి/నీళ్ళు పల్లానికే కాదు/వేర్ల ద్వారా ఎత్తులకూ ప్రవహిస్తాయి/మరి విలువలు!?/పతనానికి ప్రతీకలై ఊరేగుతున్నాయి/ వేలమంది జనానికి ఫుట్ పాత్‌లు/వందలమంది తేలిపోవటానికి రోడ్లు" (గతాగతం). భిన్న శక్తుల సంఘర్షణలోంచి తిరిగి మానవతా కుసుమాలు విరవాల్సిన అవసరాన్ని కవి గుర్తుకుచేస్తున్నాడు. పతన విలువల స్థానే మానవతా విలువల ప్రతిష్ఠాపనను కవి పలవరిస్తున్నాడు. కవి పలవరింతలను ప్రగతి శక్తులు అందుకోవాలని ఆశిద్దాం.

ఇక ఈ పుస్తకం కవర్‌పేజీ డిజైన్‌ను గురించి కొంత చెప్పుకోవాల్సిందే. ఒక అద్భుతమైన కంప్యూటర్ గ్రాఫిక్ వర్క్. పుస్తకానికి తగిన విలువను ఆపాదిస్తుంది. వెనక పేజీపై రచయిత ఫొటోలో కవిత్వం ప్రతిఫలిస్తుంది. తప్పని సరిగా ఆస్వాదించవలసిన కవితా పుస్తకం 'అక్షరాల్లో దగ్ధమై..'.

- వొరప్రసాద్

అక్షరాల్లో దగ్ధమై.. కవితా సంపుటి
రచయిత: డా॥ ఎన్. గోపి
పేజీలు: 165 వెల: రూ.80/-
పుస్తకాలు దొరుకుచోటు: శ్రీమతి అరుణ, 13-1/15బి, శ్రీనివాసపురం, రామంతపూర్, హైదరాబాద్-13 మరియు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్ అన్ని బ్రాంచీలలోకొత్త పుంతలు తొక్కిస్తుంది.
ప్రస్తుత పుస్తకం అక్షరాల్లో దగ్ధమై.



దేవవాణి
సుభాషితాలు
307 - సూక్తులు
వెల: 10/-, పేజీలు: 66
ప్రతులకు: ప్రతిభ పబ్లికేషన్స్
ప్లాన్ 2, శ్రీ శంకర్ కాలని,
ఎల్.బి. నగర్
హైదరాబాద్- 500 074

స్వీకారం

పిల్లల సంరక్షణ
డాక్టర్ సుభాష్ సి. ఆర్యా
వెల: 25/-,
పేజీలు: 40
ప్రతులకు:
ప్రజాశక్తిబుక్‌హౌస్
.1-1-187/1/2, చిక్కడపల్లి
హైదరాబాద్ -20.

రుచి

బంగాళాదుంప వడలు

కావలసిన పదార్థాలు

శనగపిండి : రెండు కప్పులు
బియ్యంపిండి : ఒక కప్పు
బంగాళాదుంపలు : 250గ్రాములు
పచ్చిమిర్చి తరుగు : పావు కప్పు
జీలకర్ర : అరస్పూన్
అల్లంవెల్లుల్లి ముద్ద : స్పూన్
కారం : అరస్పూన్
ఉప్పు : తగినంత
పసుపు : చిటికెడు
కొత్తిమీర తరుగు : అరకప్పు
నూనె : సరిపడేంత

తయారుచేసే పద్ధతి

ముందుగా బంగాళాదుంపలను ఉడికించాలి. పైపొట్టు తీసివేయాలి. వాటిని చిదిమి అందులో పైన చెప్పిన పదార్థాలన్నింటినీ (నూనెతప్ప) వేయాలి. ముద్దగా కలుపుకోవాలి. అవసరమనుకుంటే నీరు కలుపవచ్చు. ఈ ముద్దను వడలుగా చేసుకోవాలి. కాగిన నూనెలో వేసి ఎర్రగా వేయించాలి.

అరటిపండ్ల జామ్



కావలసిన పదార్థాలు

పండిన అరటి పండ్ల గుజ్జు : నాలుగు కప్పులు
పంచదార : రెండు కప్పులు
సిట్రిక్ యాసిడ్ : ఒక స్పూన్
రంగు : నచ్చినది

తయారుచేసే పద్ధతి

పండిన అరటి పండ్ల గుజ్జును ఓ గిన్నెలోకి తీసుకోవాలి. దీనిలో పంచదార వేయాలి. సన్నటి సెగపై ఉంచి, కలియబెడుతూ ఉండాలి. చిక్కగా అయిన తరువాత ఇందులో సిట్రిక్ యాసిడ్ కలపాలి. ఇష్టమైన రంగు వేసి కలుపుకోవచ్చు.చల్లారిన తరువాత సీసాలో వేసి నిల్వ చేసుకోవాలి.

- జ్యోతి

కలంస్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండి. మరి మా అడ్రస్: కలం స్నేహం, **బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.**

పేరు : శ్రీరామనేని స్నేహిత
వయసు : 6 సం॥
చదువు : 2వ తరగతి
స్కూలు: ఆక్స్‌ఫర్డ్ విద్యాలయం
హాబీలు: చదవడం, డాన్స్ చేయడం, ఆటలు ఆడడం, డ్రాయింగ్ వేయడం.
చిరునామా : ఎస్.స్నేహిత, కేరాఫ్ వేణుమాధవ్, డోర్ నం.1-10-97, రోడ్డు నెం.11, అశోక్‌నగర్, హైదరాబాద్.

పేరు : జి.హలేందర్
వయసు : 15 సం॥
చదువు : 8వ తరగతి
స్కూలు: జడ్.పి.హెచ్.స్కూల్
లక్ష్యం: పోలీస్ అవడం
హాబీలు: క్రికెట్ ఆడడం, చదువుకోవడం.
చిరునామా : జి.హలేందర్, సన్నాఫ్ బాలయ్య, అజ్జకొల్లు, కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ జిల్లా. 509 110.

పేరు : జి.బాలకృష్ణ
వయసు : 14 సం॥
చదువు : 8వ తరగతి
స్కూలు: జడ్.పి.హెచ్ స్కూల్
లక్ష్యం: గొప్ప క్రికెటర్ అవడం
హాబీలు: క్రికెట్ ఆడడం, బొమ్మలు వేయడం.
చిరునామా : జి.బాలకృష్ణ, సన్నాఫ్ కిష్టన్న, అజ్జకొల్లు, కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ జిల్లా. 509 110.

పేరు : ఎస్.పద్మ
చదువు : 10వ తరగతి
స్కూలు: జడ్.పి.హెచ్ స్కూల్
లక్ష్యం: ప్రజాసేవ చేయడం
హాబీలు: పాటలు పాడడం
చిరునామా : ఎస్.పద్మ, డాటరాఫ్ నర్సింహులు, లాల్‌కోట (పోస్ట్), చినచింతకుంట (మం), మహబూబ్‌నగర్ జిల్లా. 509 409.

పేరు : పాయం ఝాన్సీ
వయసు : 14 సం॥
చదువు : 9వ తరగతి
స్కూలు: ఎ.పి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్ & జె.సి
లక్ష్యం: డాక్టర్ అవడం
హాబీలు: కథలు చదవడం, టీవీ చూడడం.
చిరునామా: పి.ఝాన్సీ, డాటరాఫ్ వెంకటేశ్వర్లు, ఎ.పి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్ & జె.సి., భద్రాచలం, ఖమ్మం జిల్లా. 507 112.

పేరు : కొరిపెల్లి తిరుపతిరెడ్డి
వయసు : 15 సం॥
చదువు : 10వ తరగతి
స్కూలు: జడ్.పి.ఎస్ స్కూల్
లక్ష్యం: మంచి ఉద్యోగం చేయడం
ఆదర్శం: అబ్దుల్ కలాం
హాబీలు: ప్రజాశక్తి చదవడం, టీవీ చూడడం, కంప్యూటర్ నేర్చుకోవడం.
చిరునామా : కె.తిరుపతిరెడ్డి, సన్నాఫ్ ముత్యంరెడ్డి, పొన్కల్, మామడ (మం), ఆదిలాబాద్ జిల్లా. 504 310.

పేరు : జి.శ్రీకాంత్
చదువు : 10వ తరగతి
స్కూలు: జడ్.పి.హెచ్ స్కూల్, కొంపల్లి.
లక్ష్యం: డాక్టర్ అవడం
ఆదర్శం: బి.వి.రాఘవులు
హాబీలు: క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి చదవడం, రాజకీయాలు.
చిరునామా: జి.శ్రీకాంత్, సన్నాఫ్ రాములు, కల్వకుంట్ల (పోస్ట్), మునుగోడు (మం), నల్గొండ జిల్లా.

పేరు : సి.ప్రభావతి
వయసు : 15 సం॥
చదువు : 10వ తరగతి
స్కూలు: ఎం.ఆర్.ఎస్.హెచ్ స్కూల్
హాబీలు: టీవీ చూడడం, పుస్తకాలు చదవడం, ఆటలు ఆడడం.
చిరునామా : సి.ప్రభావతి, డాటరాఫ్ మల్లయ్య, ఇం.నెం: 12-42, వెంకటరమణ కాలనీ, జహీరాబాద్, మెదక్ జిల్లా.